

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శనివారం 11 నవంబర్ 2023 www.navatelangana.com

కాంగ్రెస్‌కు .. కలిసొచ్చేనా..!

- రేవంత్ రెడ్డి అనుచరులకు మొండి చేయి
- పంతం నెగ్గించుకున్న కోమటిరెడ్డి, ఉత్తమ్
- రెబల్స్ బెడద తప్పదా

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కష్టకాలమే ఎదురవుతోంది. పదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రజావ్యతిరేకత తీవ్రంగా ఉండడం వల్ల దానిని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ విఫలమౌతువస్తోంది. అందులో భాగంగానే గ్రూపు పోరుకు పేరొందిన కాంగ్రెస్‌లో రెబల్స్ బెడద తప్పేట్టు లేదు.



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ టికెట్ కోసం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ఆశావహులు పోటీ పడ్డారు. తీవ్ర కసరత్తు నడుమ ఎట్టకేలకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో మొదటి విడుదల ఆరుగురు, రెండో విడతలో ముగ్గురిని ఎంపిక చేశారు. ఆయా నియోజకవర్గాల్లో అసంతృప్తులను భుజ్జగించలేకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులకు ఆ పార్టీలో కొంత క్యాడర్ సహకరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నామినేషన్ చివరి గడి వరకు ఉత్కంఠ రేపిన సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ నియోజవర్గాల అభ్యర్థులు ఎంపిక గురువారం రాత్రి ఖరారు చేశారు. ఎంపికైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అసంతృప్తుల బాధ తప్పడం లేదు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా రెబల్‌గా, స్వతంత్రులుగా నామినేషన్ వేశారు. వీరితో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నష్టం కలిగే అవకాశం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

రేవంత్ రెడ్డికి ముండి చేయి..

రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరే సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా తన అనుచరులను కాంగ్రెస్‌లో చేర్పించారు. ఆ సమయంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇప్పించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో అన్ని నియోజకవర్గాల నుండి రేవంత్ రెడ్డి అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో తమ అనుచరులకు టికెట్ ఇప్పించడంలో రేవంత్ రెడ్డి ఇబ్బందులు పడ్డారని వార్తలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికలు రేవంత్ రెడ్డి మాట చెల్లలేదని విషయం అర్థమవుతుంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు ▸ మిగతా 7లో...



హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం

- కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- హుజూర్‌నగర్ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి

నవతెలంగాణ- హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యమని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేది కమ్యూనిస్టులేనని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య , హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా ▸ మిగతా 7లో...

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె.జెండగే తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు భువనగిరిలో 29 మంది నామినేషన్ వేసినట్లు, ఆలేరు నియోజకవర్గంలో 31 మంది నామినేషన్ వేయగా, 49 సెట్స్ వచ్చినట్టు తెలిపారు. ఈనెల 13న స్క్రూట్నీ జరుగుతుందని, 15వ తేదీ 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖర్చులు ఒక అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేయాలన్నారు. దానికి సంబంధించి సీసీ కెమెరాలు టీం, సర్వేలైన్ టీమ్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నామినేషన్ వేసిన అప్పటినుంచి అభ్యర్థులకు సంబంధించి అబ్జర్వేషన్ టీం పరిశీలిస్తున్నదని తెలిపారు. సివిజిల్ యాప్‌ను ▸ మిగతా 7లో...



12 నియోజకవర్గాల్లో... 410మంది

- ఉమ్మడి జిల్లాలో భారీగా నామినేషన్లు
- అన్ని నియోజకవర్గాల్లో కలిపి 410 నామినేషన్లు దాఖలు
- అత్యధికంగా మునుగొడులో 51 మంది
- అత్యల్పంగా దేవరకొండ లో 18 మంది

నవతెలంగాణ -మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికల గాను శుక్రవారం నామినేషన్ల పర్వం ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యాయి. అన్ని నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రధాన పార్టీల తో పాటు గుర్తింపు పొందిన పార్టీలు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు మొత్తం నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో అత్యధికంగా మునుగోడు లో 51 మంది 90 సెట్లు నామినేషన్లు దాఖలు అయ్యాయి అత్యల్పంగా దేవరకొండలో 18 మంది 34 సెట్లు నామినేషన్లు ▸ మిగతా 7లో...



నవతెలంగాణ
నల్లగొండ
2
శనివారం | నవంబర్ 11, 2023 | www.navatelangana.com



బిక్షాటన చేసి యువకుడు నామినేషన్

నవతెలంగాణ-చండూరు

నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా ఓ నిరుద్యోగి చండూరులో భిక్షాటన చేసి నామినేషన్ వేసిన ఘటన ప్రజలను ఆలోచింప జేసింది. వివరాల్లోకెళితే.. మునుగోడు మండలానికి చెందిన సత్యనారాయణ అనే నిరుద్యోగి శుక్రవారం భిక్షాటన చేసి ఎమ్మెల్యే నామినేషన్ వేశాడు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయని ఆమరణ నిరాహారదీక్ష చేశామని తెలంగాణ సాధించుకున్న తర్వాత ఉద్యోగాలు లేక యువత బిచ్చగాళ్లుగా మారారన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఇంటికో కాటన్ మద్యం సప్లయ్ చేస్తుండు అని ఆరోపించారు. కేసీఆర్‌ను రాజకీయ నిరుద్యోగిగా మార్చే వరకు పోరాటం చేస్తామని గజ్వేల్, కామారెడ్డిలో నిరుద్యోగులంతా కలిసి ఓడగొడతామని తెలిపారు. గజ్వేల్, సిద్ధిపేట లాగా మునుగోడును ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు ఓటేస్తే యువత బిచ్చగాళ్ల అవుతారని హెచ్చరించారు. ఉద్యోగాలు కావాలంటే కేసీఆర్‌కు ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ మాయ మటలు నమ్మొద్దు

- మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

కేసీఆర్ మాయ మాటలు నమ్మి మరో ఐదేండ్లు మోసపోవద్దని మాజీ సీఎల్పీ నాయకుడు కుందూరు జానారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ నామినేషన్ సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక మార్కెట్ యాడ్ నుండి కోర్టు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ అనంతరం స్థానిక మీనాక్షి చౌరస్తాలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సంపాదించుకోవడం తప్ప, ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, వర్త్య దేవేందర్ నాయక్, వేణుధర్ రెడ్డి ,ముక్క



మాల వెంకటయ్య గౌడ్, సిరందాసు కృష్ణయ్య, పున్న వెంకటేశ్వర్లు, జాల నరసింహారెడ్డి, లోకసాని శ్రీధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, రుక్మారెడ్డి, పల్లా దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలే నా ఎజెండా..

- ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధి జిమ్మేదారి తనదేనని, ప్రజల సమస్యలే తన ఎజెండా అని నల్లగొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి తేడా తెలియని వారు అనాదిగా నల్లగొండ నియోజక వర్గ ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారని ఇది నల్లగొండ దురదృష్టంని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజక వర్గ అభివృద్ధి కోసం ఆ రూపొందించిన మేనిఫెస్టోను ప్రతి గడపగడపకు చేరవేస్తానని వారన్నారు. శుక్రవారం అక్కలాయగూడెంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పిల్లి రామరాజు యాదవ్ మ్యానిఫెస్టోను విడుదల చేసి మాట్లాడారు. తన మేనిఫెస్టో ప్రజలతో విద్యావంతులతో మేధావులతో చర్చించి రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ పందుల సైదులు, ఎంపీటీసీ సభ్యులు సరస్వతి సుధాకర్ రెడ్డి, కూతురు జానారెడ్డి, బుచ్చాల నాగరాజుగౌడ్, చిర్రా వెంకట్ రెడ్డి, ఆలకుంట్ల భూపాల్, నాగరాజు,పాండు, నారగోని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

'పుట్టింది కాంగ్రెస్‌లో.. చచ్చేది కాంగ్రెస్‌లోనే'

నవతెలంగాణ-చండూరు

నా రక్తం కాంగ్రెస్ పార్టీ, పుట్టింది కాంగ్రెస్లో, పెరిగింది కాంగ్రెస్ పార్టీలోనే, చచ్చేది కూడా కాంగ్రెస్‌లోనే అంటూ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన భారీ ర్యాలీతో చండూరు చేరుకుని చండూరు సెంటర్లో సీపీఐ శ్రేణులతో కలిసి ఏర్పాటు సభలో ఆయన మాట్లాడారు. మునుగోడు గడ్డ అంటే కాంగ్రెస్ అడ్డా అని మునుగోడు ప్రజలంతా మా కుటుంబం అని అన్నారు. మునుగోడు గడ్డ తన ఊపిరి అని మునుగోడు ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు జడ్పీటీసీ నారబోయిన స్వరూపరవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపోలు జయప్రకాష్, కోడి గిరిబాబు, దోటి వెంకటేష్, పల్లె వెంకన్న, కోడి శ్రీనివాసులు,బుతరాజు వేణు,ముజ్జు,బుతరాజు శ్రీకాంత్ పాల్గొన్నారు.





అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

నవతెలంగాణ-నార్కట్ పల్లి

అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మూడవసారి గెలిపిస్తాయని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న మంత్రి కేటీఆర్ రోడ్‌షో చిట్యాల, నకిరేకల్ పట్టణంలో ఉంటుందని, 20వ తారీఖున ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన ఉందని నియోజవర్గ, కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అతని వెంట ఆ పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, సర్పంచులు దుబ్బ మధు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ప్రసన్న రాజ్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ శుక్రవారం హైదరాబాదులో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్‌తో పాటూ పలువురు ఉన్నారు.

నరసయ్య లేని లోటు తీర్చలేనిది

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సీనియర్ యుటీఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సానుభూతిపరుడు కోయగూర నరసయ్య లేని లోటు తీర్చలేనిదని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అన్నారు. గురువారం హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కొయగుర నర్సయ్య మరణించాడు. శుక్రవారం సొంత గ్రామం వల్లాలలో ఆయన పార్థీవ దేహంపై కొండా వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా 2017లో పదవి విరమణ పొందిన తర్వాత నల్లగొండలో మల్లు వెంకట నరసింహారెడ్డి విజ్ఞాన కేంద్రం గ్రంథాలయ నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేజీ కేస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పల గోపాల్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్, శాలిగౌరారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి భూపతి శీను, ముద్ద అంజయ్య, గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మట్టి దీపాలు వాడాలి: కమిషనర్

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పురపాలక సంఘం మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి శుభ దివాళి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళా సంఘాల సభ్యులు మరియు పట్టణ ప్రజలు మట్టి దీపాల ప్రమిదలు వాడాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కోరారు. దీపావళి రోజు ప్రకృతి కి హాని కలగకుండా ఉండే విధంగా మట్టి పాత్ర లోనే దీపాలు వెలిగించాలన్నారు.

తస్లిమ్‌కు ఇండియన్ బ్యూటీ ఐకాన్ అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇండియన్ బ్యూటీ ఐకాన్ అవార్డు మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంకు చెందిన ఎస్ కే తస్లీమ్ అందుకున్నారు. ఇటీవల హైదరాబాదులోని నాగోల్‌లో ఎస్వీఎం గార్డెన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆమెకు ఈ అవార్డు అందించారు. మిర్యాలగూడలోని సీతారాంపురంలో నాచురల్ బ్యూటీ హెర్బల్ గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తూ మేకప్ చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఇంటర్నేషనల్ సెలబ్రిటీ మేకప్ ఆర్టిస్ట్ జోరియన్ మేకప్ స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ జోరియన్ అజయ్ మిశ్రా మహేష్, బ్యూటీ ప్రొడక్ట్స్ డైరెక్టర్ ప్రియా రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తస్లింకు అవార్డు రావడం పట్ల బ్యూటిషన్లు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెద్దవూర

రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలకేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన కలియప్పన్ సుందరమూర్తి(40) అను వ్యక్తి పెద్దవూర మండల శివారులోగల బోగ్ మల్లా కాటన్ ఇండస్ట్రీలో మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 09న సుందర మూర్తి, అతని స్నేహితులతో వంట సామాన్లు తీసుకొని తిరిగి ఇండస్ట్రీకి వెళ్తుండగా, అదే సమయంలో పిఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన పుట్టపాక ఏడుకొండలు అను వ్యక్తి పెద్దవూర నుండి పోతునూర్ వైపు వెళ్తూ మోటార్ సైకిల్‌తో సుందర్ మూర్తిని వెనుక నుండి ఢీ కొట్టినాడు. తీవ్ర గాయాలపాలైన సుందరమూర్తి సాగర్ ప్రభుత్వ ఆసుపత్రి చేర్చగా.. శుక్రవారం పరిస్థితి విషమించి మృతి చెందారు. కేసు ధర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎంజీయూలో శాఖాధిపతులు నియామకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎంజీయూలో వివిధ శాఖల అధిపతులను, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్‌ల నియామకం శుక్రవారం నిర్వహించారు. బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా డా. ప్రేమ్ సాగర్, బయోటెక్నాలజీ శాఖాధిపతిగా డాక్టర్ కె మాధురి, బయో కెమిస్ట్రీ శాఖ అధిపతిగా డా. ఎం తిరుమల, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డా. ఎమ్ రాంచందర్ గౌడ్ ను నియమిస్తూ శుక్రవారం రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరుచుటకు సమాజ హితమైన, పరిశోధనలకు ఆస్కారం ఉన్న సిలబస్‌ల రూపకల్పన, శాఖపరమైన విధాన నిర్ణయాలను జరిపించాలని కోరారు.

యూటీఎఫ్ భవన్‌లో ఉచిత కంటి శిబిరం



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

మ్యాక్సీవిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవన్ లో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సుమారు 15 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు పరీక్ష చేసిన వారిలో కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని హైదరాబాద్ వనస్థలిపురంలోని మ్యాక్సీవిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి కి తీసుకువెళ్లి శస్త్ర చికిత్స చేసి అనంతరం నల్లగొండకు చేర్చే బాధ్యతను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డివిజన్ టాప్రా గౌరవాధ్యక్షులు చిలుక సోమయ్య, నల్గొండ డివిజన్ గౌరవాధ్యక్షులు గుండాల బిక్షమయ్య రాయప రెడ్డి, డాక్టర్లు కిషోర్, సంగీత, జ్యోతి, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | నవంబర్11, 2023 | www.navatelangana.com

మీ కంటి ముందే అభ్యర్థి- మీ ఇంటి ముందే అభివృద్ధి

- గాదరికి మరో మారు పట్టం కట్టండి
- రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి తెలంగాణ ఉద్యమ నాయకుడు స్థానిక



శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌కు నియోజకవర్గ ప్రజలు మరొకసారి ఆలోచించి ఓటు వేసి ఆశీర్వదించాలని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం తుంగతుర్తిలో ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌కు మద్దతుగా మూడో సెట్ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బీఆర్‌ఎస్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.అభివృద్ధి చేసే పార్టీ ఏది, అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్న నాయకుడు ఎవరనేది ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ప్రజలకు గుర్తు చేశారు.ఎవరెన్ని దొంగ వాగ్దానాలు చేసిన ప్రజలునమ్మొద్దన్నారు.గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోగా.. ఎన్నికలు రాగానే దొంగ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఇతర పార్టీల నుండి బహిష్కరించిన వాళ్లకు టికెట్ ఇచ్చి రాజకీయ విలువలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.ఒక స్థిరత్వం కలిగిన పార్టీ బీఆర్‌ఎస్ పార్టీ అని అన్నారు.గాదరి కిశోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, శ్రీరాముల అయోధ్య, అడ్డగూడూరు మండలఅధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,మామిడిసర్వయ్య, వెంకటేశ్వర్లు, ఎల్లబోయినభిక్షం, పులుసు వెంకటనారాయణగౌడ్,మల్లెపాక వెంకన్న, తడకమళ్ళ రవికుమార్, పూర్ణ పాల్గొన్నారు.

తుంగతుర్తి గడ్డపై మరో మారు గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఆరు దశాబ్దాలలో జరిగిన అభివృద్ధి తొమ్మిదేండ్లలోనే..
- అభివృద్ధి స్థిరీకరణ కోసం గాదరి మళ్ళీ కావాలంటున్న ప్రజలు

నవతెలంగాణ-తిరుమలగిరి



రాజకీయాలలో 30 ఏళ్లకు ఒకసారి పెను మార్పులు వస్తాయని రాజకీయ విశ్లేషకులు మేధావులు చెబుతూ ఉంటారు.ఊహించిన విధంగానే 2014లో తుంగతుర్తి నియోజకవర్గానికి అభివృద్ధి కారణజన్ముడుగా గాదరి కిషోర్ కుమార్ వచ్చి కొత్త ట్రెండు మార్పుగా నిలిచారు.60 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో చేసి చూపించారని, తుంగతుర్తి గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఊహించని అభివృద్ధి జరిగింది తొమ్మిదేండ్ల కాలంలో రూ.6500 కోట్ల నిధులతో చేసిన పనులు దాని నిరూపిస్తున్నాయన్నారు. వరుస విజయాలు సాధించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసి ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారన్నారు.ఆధునిక పరిజ్ఞానం, నేటితరం, యువతరంకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ముందుకు సాగుతూ తుంగతుర్తి నియోజకవర్గ రూపు రేఖలు మార్చారన్నారు.విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పాత, కొత్త తరం వాళ్లను కలుపుకుపోతూ, పార్టీలకతీతంగా విమర్శలకు తావు లేకుండా శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లాగా అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను ప్రత్యక్షంగా చూసి సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధికి తుంగతుర్తిని చిరునామాగా నిలిపారన్నారు.గోదావరి నీళ్లను ఎస్సారెస్పీ కాల్వల ద్వారా అందించి బీడు భూములను సాగులోకి తీసుకువచ్చి రైతుల మొహాల్లో ఆనందం నిలిపారన్నారు. నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని ధాన్యబండాగారంగా తయారుచేసి రైతు రాజ్యం తీసుకువచ్చారన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలు 49700 ఆసరా పెన్షన్లు,12000 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్,8745 మందికి కేసీఆర్ కిట్లు, 9 గురుకులాల ఏర్పాటు,రూ. 2000 కోట్లతో మూడు జాతీయ రహదారుల నిర్మాణం, రూ.44 కోట్లతో తుంగతుర్తిలో వంద పడకల హాస్పిటల్ మంజూరు,133/11 కేవీ రెండు సబ్ స్టేషన్లు,33/11 9 సబ్‌స్టేషన్‌ల నిర్మాణం, తిరుమలగిరి మండలంలో 2500 కుటుంబాలకు దళిత బంధు, మిషన్ కాకతీయ పథకం ద్వారా నాలుగో విడతల్లో 478 చెరువులు, కుంటలను 199 కోట్లతో పూడిక అలుగుకట్టల మరమ్మత్తులు, రూ.77 కోట్లతో ఆరు చెక్‌డ్యాముల నిర్మాణం, నియోజకవర్గంలో 52 పల్లె దావఖానలు,1601 మందికి రూ.68 కోట్లతో సీఎంఆర్‌ఎఫ్ ఆర్థిక సహాయం, పల్లె పట్టణ ప్రగతి ద్వారా పచ్చని చెట్లు ప్రగతివనాలు, గ్రామాలలో సీసీరోడ్లు, డ్రయినేజీలు, బీటీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం ఇలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమానికి నియోజకవర్గంలో పెద్దపీట వేశారన్నారు.నవంబర్ 30న బీఆర్‌ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కేసీఆర్ పాలనలో అణచివేత,అవమానాలు ఎదుర్కొంటున్న దళితులు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో పైపై మెరుగులు దిద్ది అదే అభివృద్ధి అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్‌ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ ఆరోపించారు.శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.బీఆర్‌ఎస్,కేసీఆర్ చెప్పేవన్ని అబద్ధపు మాటలేనని చెప్పారు.1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారన్నారు.తెలంగాణ ఇస్తే కాంగ్రెస్? పార్టీలో బీఆర్‌ఎస్‌ను విలీనం చేస్తానన్నారని, ఇచ్చిన మాటను తప్పిన మోసగాడు కేసీఆర్‌అని ఆరోపించారు.1200 మంది ఆత్మబలిదానం చేసుకున్న అమరవీరుల కుటుంబాలను విస్మరించారన్నారు.తప్పుడు మాటలు,మోసపూరిత వాగ్దానాల పునాదిపై బీఆర్‌ఎస్ నడుస్తుందన్నారు.తెలంగాణ వస్తే ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని,దళితులకు మూడెకరాల ఇస్తానని,నీళ్ళు,నిధులు,నియామకాల పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.పదేండ్లలో దళితులకు మూడు ఎకరాల భూమి కాదు కదా.. మూడు అంగుళాల భూమిని కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీని నామరూపాలు లేకుండా తుడిచి వేయాలని, తమపార్టీ



నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తూ కేసీఆర్, బీఆర్‌ఎస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.తన నిజాయతీని ఉద్యమ పోరాటస్ఫూర్తిని గుర్తించి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని, పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీమంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామోదర్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌ల సహకారంతో అత్యధిక మెజార్టీతో గెలుపు తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డి,యుగంధర్,తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరిగోవర్ధన్, పాల్వాయినగేష్ ,అజయ్, కొండరాజు పాల్గొన్నారు.

మందుల సామేల్ నామినేషన్‌కు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందుల సామెల్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్న శుభ సందర్భంగా మండల కేంద్రం నుండి భారీ ఎత్తున ఆ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి అనంతరం తుంగతుర్తికి తరలివెళ్లాయి. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి గడ్డమీద కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట్ల ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి,మహేశ్వరం చంద్రకళ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,దరిపెల్లి వీరన్న,జటంగి గణేష్‌యాదవ్,కేశవాచారి,ముత్యం ప్రసాద్ పాల్గొన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా

నామినేషన్ దాఖలు చేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజల కోరిక మేరకు తాను అసెంబ్లీ నుండి పోటీ చేస్తున్నానని ఆశీర్వదించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ నుండి టిక్కెట్ రాకపోవడంతో శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాలుగా సూర్యాపేట నియోజక వర్గంలో వివిధ హోదాలలో ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. పార్టీలోని సీనియర్ల స్వార్థబుద్ధితో సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల అభిష్టానికి వ్యతిరేకంగా అభ్యర్థి ఖరారు జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే నివాసముంటు అనునిత్యం పార్టీ కార్యకర్తల, ప్రజల కష్టనష్టాలను కాపాడే వారికి కాంగ్రెస్‌లో గుర్తింపు కరువైందని ఆవేదన వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో దాదాపు మూడు దశాబ్దాలుగా స్థానికేతర నాయకులు తిష్ట వేశారని విమర్శించారు.నియోజకవర్గ ఓటర్లు ప్రాంతీయ భేదాలకు అతీతంగా స్థానికేతరులను ఎన్నుకున్నారని, ఎన్నికైన స్థానికేతర ప్రజాప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపలేదని ధ్వజమెత్తారు.రాజకీయ పరిణితి కలిగిన సూర్యాపేట ఓటర్లు స్థానికేతరులను తరిమి కొట్టడానికిసిద్ధమయ్యారని పేర్కొన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ఓటర్ల నాడి ఏమాత్రం గ్రహించకుండా ప్రస్తుత ఎన్నికలలో సైతం స్థానికేతరులకు టికెట్లు కేటాయించారని విమర్శించారు.ఉన్నత ఉద్యోగ అవకాశం వదులుకొని ప్రజాజీవతంలోకి అడుగుపెట్టిన నాకు, మీ ఆశీర్వాద బలంతో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగే అవకాశం దక్కిందన్నారు.ప్రస్తుత పర్యాయం తనను గెలిపిస్తే సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి, మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు.చైతన్య వంతమైన సూర్యాపేట ఓటర్లు నాటి నైజాం సాయుధ పోరాట స్ఫూర్తితో ధన, అధికార బలం తో సూర్యాపేట నాయకులను అణగదొక్కుతున్న వారిని తరిమి కొట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సత్తా చూపించి, అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకొని సోనియా గాంధీకి కానుకగా ఇద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



మల్లు లక్ష్మి నామినేషన్‌కు తరలివెళ్లిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్ సందర్భంగా మండలంలోని పట్టణంలోని సీపీఐ(ఎం) శ్రేణులు నేరేడుచర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి హుజూర్‌నగర్‌కు తరలి వెళ్లారు.అంతకుముందు పట్టణంలో భారీగా బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు కొదమకొండ నగేశ్, కందగట్ల అనంతప్రకాష్, ఏకలక్ష్మి, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ ,సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, అనగంటి మీనయ్య,పాతూరు శ్రీనివాసరావు, ఎడ్ల సైదులు, పటాన్ జానీ, రంజాన్,అల్వాల శ్రీధర్,మర్రి నాగేశ్వరరావు,బొప్పన రాణెమ్మ, పాలకూరి రాములమ్మ, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



కోదాడకు తరలివెళ్లిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-మోతె

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామి నేషన్ వేస్తున్న సందర్భంగా శుక్రవారం సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో కోదాడకు తరలివెళ్లారు .తరలిన వారిలో ఆపార్టీ మండలకార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, నాగంమల్లయ్య, కె.సత్య నారాయణ, సోమగాని మల్లయ్య, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, గుగులోతు కృష్ణ,చతుర్పల్లి మల్లయ్య, భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు,ఐద్వా నాయకురాలు ముల్కూరు మణెమ్మ, ఎడమ పద్మ, నాయకులు బోగ్రాజువెంకన్న, గంగరాజు, మేకల రాములు ఉన్నారు.



ఓపీఓలకు శిక్షణ

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు హాజరయ్యే నూతనకల్,మద్దిరాల మండలాల ఉపాధ్యాయులకు(ఓపీఓలకు) శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములునాయక్, మాస్టర్ ట్రైనర్స్ రవీంద్రబాబు, మేడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎమ్మెల్యేగా గెలిపించండి

- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తా
- సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ



నవతెలంగాణ-వలిగొండరూరల్

భువనగిరి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అత్యధిక ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కొండమడుగు నరసింహ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పులిగిల్లలో ప్రారంభించి అక్కడి నుండి కెర్చిపల్లి, వీర్ల గడ్డ, మొగిలిపాక, తుర్కపల్లి, గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డికి రెండు దఫాలుగా అవకాశం ఇస్తే స్థానికంగా ఉండకుండా హైదరాబాదులో ఉంటూ ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే హైదరాబాద్ కు ఎమ్మెల్యే వద్దకు ప్రజలు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. తనకు అవకాశం కల్పిస్తే భువనగిరిని కేంద్రంగా చేసుకొని నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం నియోజకవర్గమంతా తిరుగుతూ పని చేస్తానని చెప్పారు. బునాది గాని కాలువను పూర్తిచేసి వలిగొండ మండల పరిధిలోని సుమారు 15 గ్రామాలకు సాగునీరు అందించేందుకు కషి చేస్తానని, అవసరమైతే ప్రభుత్వంతో ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని అన్నారు. భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో కనీసం డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేని ఎమ్మెల్యే పనితీరును ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలకిచ్చిన అనేక హామీలు విస్మరించారని దళిత బందును,గహాలక్ష్మి, బీసీ లోన్స్ ను వారి పార్టీ కార్యకర్తల పథకాలుగా మార్చారని వారందరినీ మోసం చేసారని విమర్శించారు. ఎన్నికలు రాగానే డబ్బుల్ని ఎదజల్లి ప్రజల ఓట్లను కొల్లగొట్టుకొని తిరిగి ఐదు సంవత్సరాల వరకు ప్రజా సమస్యలను పట్టించుకోని నాయకులకు అందరికీ బుద్ధి చెప్పి నిరంతరం ప్రజా సమస్యలపై,వ్యవసాయ కూలీల సమస్యలపై, కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నాకు ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలనికోరారు.ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించడం ద్వారా ఈ ప్రాంతం అభివద్ధి చెందే అవకాశముందన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పులిగిల్ల మాజీ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి ,కందడి సత్తిరెడ్డి,మొగిలిపాక గోపాల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, పార్టీ శాఖ కార్యదర్శులు దయ్యాల సత్య రాములు, వెల్మకన్నె బాలరాజు,గుండేపూరి నర్సింహ,నాయకులు మారబోయిన నర్సింహ, దొడ్డి బిక్షపతి, దేశపాక రవి,వేముల చంద్రయ్య,వేముల అమరెందర్, వరికుప్పల యాదయ్య,బొడ్డు రాములు,వేముల ఆనంద్,పలుసం స్వామి,రాధారపు మల్లేశం,సల్లా ఐలయ్య,సంజీవరెడ్డి,నర్శిరెడ్డి,వెంకట్ రెడ్డి, వడ్డేమని మధు,వేముల ముత్తయ్య,వేముల జ్యోతి బస్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకను గెలిపించండి: కొండమడుగు నర్సింహ

భూదాన్ పోచంపల్లి:గ్రామాలలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి గ్రామాలలో వచ్చినా సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకుపోయి అనేక పోరాటాలు నిర్వహించి రైతాంగం సమస్యల వ్యవసాయ కూలీల సమస్యల పైన కార్మిక కర్షక సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాటాల నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి కొనమడుగు నరసింహ అన్నారు శుక్రవారం ధర్మ రెడ్డిపల్లి వంక మామిడి దంతూరు జూబ్లీ కనుముక్కల గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన ఉండి పేద ప్రజల సంక్షేమ కోసం అనేక ఉద్యమాలు చేశామన్నారు పిల్లాయిపల్లి ధర్మారెడ్డి పల్లె భునాది కాలువ కోసం పాదయాత్ర చేసి ప్రభుత్వ ఒత్తిడి చేసి పిలాయి పెల్లి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి సాగు అందించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. సాగు,తాగునీరు కోసం 800 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన చరిత్ర కమ్యూనిస్టు అన్నారు .ఈనెల 30న జరిగే ఎన్నికలలో నన్ను ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు . కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పైలఆశయ కూరపాటి రమేష్ కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు గడ్డం వెంకటేశం మంచాల మధు బిక్షపతి రామ్ రెడ్డి పద్మారెడ్డి పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు .

వృద్ధాప్య పెన్షన్ పథకాన్ని సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ

- సీసీ రోడ్లు తప్ప నువ్వు చేసిన అభివృద్ధి ఏమి లేదు
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం



నవతెలంగాణ -రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్లు, రైతుబంధు, ఉచిత విద్యుత్ పథకాలను రద్దు అవుతాయని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, నాయకులు పనికట్టుకుని అసత్య ప్రచారాన్ని చేస్తున్నారని ఇది ఎంత మాత్రం నిజం కాదని, వృద్ధాప్య, వితంతు, గీతా, నేత, వికలాంగుల పెన్షన్ ఇచ్చే పథకాన్ని అనేక దశాబ్దాల క్రితమే రూపొందించి అమల్లోకి తెచ్చి, దిగ్విజయంగా అమలు చేసింది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని ఇంద్రపాలనగరం, బోగారం, కొమ్మాయిగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలను కలుసుకొని ఇంటింటికి వెళ్లి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయా గ్రామాల కూడలి ప్రాంతాలలో ప్రచార రథం పై నుండి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వచ్చిన నాకు ఆప్యాయంగా ఘనస్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామాలలో కొన్ని సీసీ రోడ్లు వేయడం తప్ప ఏమి అభివృద్ధి చేశారో చెప్పుకోవడానికి లేక బూతులు ఎత్తుకుంటున్నారని, స్థానిక నాయకులను తిడుతున్నారని ఆయన ఆరోపించారు. 'నీవు, నన్ను, మా నాయకులను తిడుతుంటే నేను, నిన్ను' తిడితే ప్రజలకు జరిగే లాభం ఏంటి లింగయ్య అని ఆయన ప్రశ్నించారు. చిరుమర్తి లింగయ్య ఆయన పదవీకాలంలో గ్రామాలలోని అనేకమంది యువకులపై కేసులు పెట్టారని, వాటి విముక్తికి ఇక్కడున్న పరిపాలన మారాలన్నారు.తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, పూస బాల కిషన్, మారపల్లి మల్లారెడ్డి, గంగుల వెంకట రాజారెడ్డి, మందడి ఉదయ్ రెడ్డి, పున్న జగన్మోహన్, కూనూరు సాయికుమార్, పున్న రమేష్, గాదే శోభారాణి, సింగన బోయిన జంగయ్య, గంపల రామచంద్ర రెడ్డి, మద్దెపూడి ఐలయ్య, గోగు హరిప్రసాద్, సింగనబోయిన గణేష్, ఎంపీటీసీలు పూస బాలమణి బాలనరసింహ, మాడూరి జ్యోతి రామచంద్రరావు, మహమ్మద్ రెహాన్, బొడ్డుపల్లి లింగయ్య, జేల్ల వెంకటేష్, ఎండి అక్రమ్, మోటే మారయ్య, కూనూరు కృష్ణ గౌడ్, గురజాల అంజిరెడ్డి, గోపగోని సహదేవ్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో ఇంద్రపాలనగరం, బోగారం, కొమ్మాయిగూడెం గ్రామాలలో సుమారు 300 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వేముల వీరేశం వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని వేముల వీరేశం సందర్భంగా సూచించారు.



ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని ఈనెల 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి కుమార్ రెడ్డి అన్నారు: . శుక్రవారం పట్టణ కేంద్రంలో ఇంటింటి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. గ్యారంటీ కార్డుల పట్ల ఓటర్లలో మంచి స్పందన ఉందని ప్రభుత్వపై వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ విస్మరించి ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఉన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ రాలేదన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పోచంపల్లి ఆయా గ్రామాలనుండి వందలాదిమంది వందలాదిమంది అనిల్ కుమార్ రెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ కలవగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం, పిఏసిఎస వైస్ సామ మోహన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, అని రెడ్డి జగన్ రెడ్డి, చైర్మన్ భారతలవ కుమార్, బండారు ప్రకాష్ రెడ్డి, గునిగంటి రమేష్, వివిధ గ్రామాల గ్రామ శాఖలు కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేశాను గెలిపించండి

- పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి: భువనగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ఈ నెల 30న జరిగే ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.బీ హ్యాట్రిక్ దిశగా టిఆర్ఎస్ పోచంపల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పోచంపల్లి మండలంలో దేశ్ముఖి, పిల్లాయిపల్లి, జగత్ పల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయపల్లి, పెద్ద రావులపల్లి, గౌస్ కొండ, రామలింగంపల్లి, ఇంద్రియాల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నిలవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ తోని అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి మండలపార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కందాడిభూపాల్ రెడ్డి, రావుల శేఖర్ రెడ్డి , సిలివేరు బాల నరసింహ, టిఆర్ఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



మరో అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

మిర్యాలగూడ:మరోసారి అవకాశం ఇస్తే మిర్యాలగూడను మరింత అభివృద్ధి చేస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మార్నింగ్ వాకర్స్ తో ములాఖత్ అయ్యారు. పలువురిని పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరించారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సమగ్ర పట్టణాభివృద్ధి కొనసాగడం కోసం మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికా రంలోకి రావాలని, ఈ నెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటీసీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అతని వెంట మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అంగు ఆర్భాటాలకు ఆగం కావొద్దు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

అవకాశవాద నాయకుల అంగూ ఆర్భాటాలకు ప్రజలు ఆగం కావొద్దని, మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తనని ఎన్నికల్లో గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని కొరటికల్ గ్రామంలో మొదటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజవర్గ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కెసిఆర్ సహకారంతో ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినందుకు, రూ.570 కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు వేయించిన తనకు మరోసారి అవకాశం ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల సీనియర్ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, సర్పంచులు వల్లూరి పద్మా లింగయ్య, కంచి జ్యోతి, ఎంపీటీసీలు ఒంటెపాక వెంకటమ్మ, బొల్లగిరి లింగయ్య, పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్, మండల నాయకులు అయితే గోని విజయ్ గౌడ్, ప్రణయ్ ఉన్నారు.

స్థానికుడైన సామేల్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



స్థానికుడు, ఉద్యమకారుడు తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ హస్తం గుర్తుకు ఓటేసి మెజారిటీతో గెలిపించుకొని నియోజకవర్గ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రయివేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదరబోయిన లింగయ్య కోరారు.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేస్తూ ఈ ప్రాంతంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ఆనాడు జేఏసీ పిలుపుమేరకు సకలజనుల సమ్మెలోనూ, మిలియన్ మార్చ్‌లోను సాగరహారం వంటి కీలకమైన కార్యక్రమాలతో చురుకుగా పాల్గొన్న వ్యక్తి మందుల సామేల్ అన్నారు.2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు ఆనాటి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోయినా కమిట్మెంట్ కలిగిన వ్యక్తిగా డాక్టర్ గాదర్ కిశోర్‌కుమార్ గెలుపు కోసం కృషి చేశారన్నారు.2018 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టికెట్ ఇస్తానని ఇవ్వకపోగా మందుల సామెల్‌ను చులకనగా చూస్తూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెట్టడం ద్వారా బీఆర్ఎస్‌ను వీడిన ఆయన ఈ మధ్యకాలంలోనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్.దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారన్నారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామేలు మాదిగకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీల మద్దతుతో పాటు ఈ ప్రాంత నిరుద్యోగుల మద్దతు పూర్తిగా ఉన్నందున తుంగతుర్తి ప్రజలు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నామన్నారు.ఉద్యమ బిడ్డను గుర్తించి తుంగతుర్తి టికెట్ ఇచ్చి గౌరవించిన కాంగ్రెస్ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు నిరంతరంగా అందిస్తున్న బీఆర్ఎస్ ను గెలుపు ఖాయమని ఆ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం, కాచారం, ధర్మారెడ్డి గూడెం, కంటంగుడెం, చిన్న గౌరాయిపల్లి, సాదువెల్లి, గౌరాయిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీని మూడోసారి గెలిపించాలని అన్నారు. రైతుల కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రైతులకు అన్ని విధాల సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు వంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదు తెలంగాణలో మాత్రమే వాళ్ళు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, కాచారం గ్రామ సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, యువజన విభాగం సెక్రటరీ జనరల్ బీబీనగర్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ స్వర్గం నరహరి, బుచ్చిరెడ్డి, ఎండి సలీం, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ జిన్న మాధవరెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, గౌరాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆతుకూరి ఐలయ్య, వీరేశం, శ్రీకాంత్, పిట్టల సత్యనారాయణ, హరినాథ్ రెడ్డి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దొంగలు... అవినీతిపరులు..

- కాంగ్రెస్ పై శివమెత్తిన బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి
- కామ్ గా ఉండే పైళ్ల.. మంత్రి మల్లారెడ్డి తరహాలో స్పీచ్
- జనము కేరింతలు. ..అరుపులు కేకలు



నవతెలంగాణ - భువనగిరి

అతను ప్రశాంతంగా, తక్కువ సమయముతో తన ప్రసంగాన్ని ముగిస్తారు. ఎక్కువ మాట్లాడలేడు. ..అని నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలతో పాటు సొంత పార్టీ నాయకులు ప్రజల భావిస్తారు..ఇది పది సంవత్సరాలుగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రచార తీరు. .. ఇది గతం ముచ్చట. ... ప్రస్తుతం నామినేషన్ సందర్భంగా పూర్తిగా తన ఆహా భావాలు, ఏయ్, ఏయ్ అంటూ...ఎక్కడ దొరికార్రా అంటూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాల తో కూడిన పౌరుష పదాలతో ఆవేశంగా ఊగుతూ ప్రసంగిస్తుంటే కార్యకర్తల్లో జోరుని నింపాయి. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి నేను పూల అమ్మిన, పాలమ్మిన అనే ప్రసంగాలను మరిపించాయి. పైళ్ల శేఖర్ రెడ్డి ప్రసంగం ప్రజలను ఆశ్చర్య చెక్కితులను చేశాయి. తెలంగాణ యాసలో ప్రసంగం ఇస్తూ చేతులు ఊపుతూ పౌరుష పదజాలంతో చేసిన పైళ్ల శేఖర్ రెడ్డి స్పీచ్ యూట్యూబ్లో చెక్కర్లు కొడుతున్నాయి.

ప్రసంగం లో కొన్ని మాటలు. ..

కాంగ్రెస్ పార్టీ అవినీతిపరులు లంగలు. ..దొంగలు అంటూ ఎన్టీ రామారావు సినిమా డైలాగుల మాదిరిగా చేతులు ఊపుతూ వ్యంగాస్త్రాలను స్పందించారు. కాంగ్రెసోళ్లు 18 మంది మంత్రులు ఉంటే వారు 18 మంది ముఖ్యమంత్రి అని ఫీల్ అవుతారని నవ్వుతూ ఎద్దేవా చేశారు . ఎక్కడ దొరికారు రా ఈ రాష్ట్రానికి. ..మీరు కేసీఆర్ కు సరిపోతారా అంటూ సరిపోతారా అంటూ ప్రజలను రెచ్చగొట్టారు. కార్యకర్తలు లేదు లేదు అంటూ నినాదాలు. మా ముఖ్యమంత్రి అంటే ఏమనుకుంద్రు. తెలంగాణ సాధించిండు, గొప్పగా పరిపాలించిండు పేదలు ధనికులు కావాలని ముఖ్యమంత్రి ఆలోచన..ఏయ్ కాంగ్రెస్ వాదుల్లారా నాలుగు బండ్లు కట్టి దళితుల దగ్గరికి వెళ్లి నానా యాగన చేస్తున్నారా ఖబర్దార్ నోటి కాడ బొక్క కొడుతున్నారు. రా 110 కోట్లు ఉన్నాయి అవి లబ్ధిదారులకు గుర్తించాము ఇస్తాము అవసరమైతే మరో రెండు మూడు వందల కోట్లు పెట్టి ఈ రాష్ట్రమంతా దళితులకు దళిత బంధువు ఇస్తాం ప్రతిపక్షాలు ఏమీ ఇవ్వలేదు. . కాంగ్రెస్తో ఎంటిక మందం కూడా రాదు. గోతికాడి నక్కలు. కేసీఆర్ పేదల పక్షపాతి మేనిఫెస్టో చూశారా ఎంత గొప్పగా ఉంది అంటూ ఊగిపోయారు. అతను మాట్లాడుతున్నంత సేపు ప్రజలంతా ప్రతి మాటకు చప్పట్ల వర్షాలు కురిపించారు. కేసీఆర్ ను గెలిపిద్దాం. భువనగిరిలో గులాబీ జెండా పాతుధాం మన గెలుపును ఎవ్వడు అడ్డుకోలేరు ..కారు గుర్తుకు ఓటేద్దాం. . అంటూ నినాదాలు చేశారు .ఇంత ఘాటుగా తెలంగాణ యాస భాషలో మాట్లాడి ప్రజల మనసులను ఆకట్టుకున్నారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు

- స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్, ఎస్పీ అపూర్వరావు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం భారత ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. దేవరకొండ, నాగార్జున సాగర్ నియోజకవర్గాలకు సంబంధించి సాధారణ పరిశీలకులు అర్ కన్నన్, మిర్యాలగూడ, నల్గొండ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు అవినాష్ చంపా వత్, మునుగోడ్, నకిరేకల్ నియోజకవర్గాలకు కె.బాల సుబ్రహ్మణ్యం, ఐఏఎస్‌లను సాధారణ పరిశీలకులుగా ఎన్నికల కమిషన్ నియమించింది. కేంద్ర సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్, కె.బాల సుబ్రహ్మణ్యం, పోలీస్ పరిశీలకులు వినీత్ ఖన్నాలకు ఎలక్ట్రిసిటీ అతిథి గృహంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్వి కర్ణన్, ఎస్‌పి అపూర్వరావులు పుష్ప గుచ్ఛం అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ వారికి వివరించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ఫిర్యాదులపై సంప్రదించవచ్చు...

అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏవైన ఉన్నట్లైతే తెలియజేయాలని కేంద్ర సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. మును గోడ్, నకిరేకల్ నియోజక వర్గాలకు సంబంధించి సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, మొబైల్ నంబర్ 8143880655, లైజన్ అధికారి కె.శ్రీనివాసులు నంబర్ 9948095101 లో అందు బాటు లో ఉంటారు. మిర్యాలగూడ, నల్గొండ నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్ మొబైల్ నంబర్ 8143550654, లైజన్ అధికారి యాకూబ్ అలీ నంబర్ 7036771554లో దేవరకొండ, నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు అర్‌కన్నన్ మొబైల్ నంబర్ 8712200653,లైజన్ అధికారి సయ్యద్ జిలానీ నంబర్ 8501061615 లలో అందుబాటు లో ఉంటారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని వారు తెలిపారు.

ఫిర్యాదులను నేరుగా తెలియజేయండి: ఎస్పీ

అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏవైనా ఉన్నట్లైతే నల్గొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలకు సంబందించి కేంద్ర పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా ఫోన్ నంబర్ 8143880657, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాలకి సంబందించి వీనిత్ ఖన్నా 8143780656 నంబర్లకు సమాచారం తెలపాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

- తెలంగాణ వ్యతిరేకులు అంతా ముఠా కట్టారు
- తెలంగాణ ద్రోహులకు, నికార్సైన తెలంగాణ బిడ్డ కేసీఆర్ కు మధ్య పోటీ
- ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్



నవతెలంగాణ- కోదాడరూరల్

మరోసారి కోదాడ గడ్డ పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఇన్‌చార్జి శశిధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం నడిగూడెం మండలంలోని వల్లపురం, సిరిపురం, నారాయణ పురం (కోడిపుంజుల గూడెం) ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని ఆయన తెలిపారు.కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను. ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నాను అని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫెస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్టైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుంది అని అన్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని తెలిపారు. 28 రోజుల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ అని తెలిపారు.గత తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజలతో ఉన్నామన్నారు. అనంతరం గ్రామంలోని వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు,సొసైటీ చైర్మన్ రాజేష్, మండల నాయకులు కాసాని ప్రసాద్, దేవబత్తిని సురేష్, అనంతుల ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు వట్టికూటి చంద్రయ్య, నాగేందర్ రెడ్డి, ఆయా గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు ఈదయ, మొక్క రామయ్య, నాగేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ వస్తే రైతులు ఆగం



● బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ-బొమ్మలరామరం

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుబంధు ఆగమైతదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సీట్లు అమ్ముకునేదాని పైన ఉన్న శ్రద్ధ ప్రజల పైన లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వస్తే రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి లాంటి గొప్ప పథకాలు తీసివేసే అవకాశం ఉందని. ప్రజలు ఆలోచించాలని కోరారు. అనంతరం సోలిపేట గదరాల తండా ప్యారారం తిమ్మాపురం గ్రామాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్మల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహా, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సెక్రటరీ జనరల్ లక్ష్మారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సర్పంచులు బీరప్ప, నవీన్ గౌడ్,మండల నాయకులు సింహ్మారెడ్డి, పోచం రెడ్డి, కొండోజు ఆంజనేయులు, గొడుగు చంద్రమౌళి, శ్రీనాథ్ గౌడ్, వంగ మధుసూదన్ రెడ్డి, మైలారం రామకృష్ణ, అరిగె మహేష్, సత్యనారాయణ, అజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు భారీగాతరలిన సీపీఐ(ఎం)నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట



సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న పెంకులు నామినేషన్ కు శుక్రవారం రామన్నపేట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నకిరేకల్ కు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టులను ఆదరించి నకిరేకల్ లో అవకాశవాద రాజకీయాలను రూపుమాపాలని ఆయన పిలుపునిచ్చారు. నర్రా రాఘవరెడ్డి లాంటి ఆదర్శ నేతలు ప్రాతినిధ్యం వహించి, రాష్ట్రంలోనే నకిరేకల్ కు గుర్తింపు తెచ్చారని, ప్రజ సమస్యలపై నిత్యం పోరాడే సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆదరించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహచారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రరవిందర్ రెడ్డి, నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, కందుల హనుమంతు, ఎండి రషీద్, బావండ్ల పల్లి సత్యనారాయణ, మేడి గణేష్, పులి భిక్షం, రాసాల రమేష్, కుందూరు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన నమిల ముదిరాజులు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం నమిలగ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముదిరాజ్ సంఘం నాయకులు పులి చంద్రమౌళి ,గ్రామ శాఖ అధ్యక్షులు యండి యాకుబ్ , సెక్రటరీ జనరల్ సిద్దులు, యూత్ అధ్యక్షులు మన్నే ప్రభాకర్, నీల నరసింహుల ఆధ్వర్యంలో శుక్రవారం 145 మంది ముదిరాజ్ సంఘం నాయకులు చేరారు. చేరిన వారిలో పండుగ వెంకటయ్య, బోయిని తిరుపతి , పులి సాయిలు, పులి రమేష్, పండగ కిష్టయ్య ,పండగ సత్తయ్య, వెంకటయ్య ,పులి లక్ష్మయ్య, పులి పరుశురాములు,నీల సిద్ధులు, నీల వెంకట నరనయ్య,యూత్ నాయకులు పులి హనుమంతు,రాజు,నీలరాజు,చింతల బాబు, చింతల కనకయ్య, చింతల పరమేష్ ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి.రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీ నుండి జలపు వనజ రాంరెడ్డి, బిర్లా. ఐలయ్య సమక్షంలో ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానిని చెందిన బీఆర్ఎస్ చెందిన మాజీ ఎంపీటీసీ పిక్క. శ్రీనివాస్ చేరారు.పార్టీ కండువాలు కప్పి వారు సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తల పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండలంలోని వర్కట్ పల్లి, జాలుకాల్వ గ్రామాలలోని బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మండలంలోని ఎం తుర్కపెల్లిలో తుమ్మల యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సందర్భముగా పార్టీ కార్యాలయం ప్రారంభించి ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలుసం సతీష్, బంగారు మహిపాల్,మాడ్గుల గిరిబాబు, లోడే వెంకటేశం, మీసాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్లను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు పరిష్కరించే ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనబోయిన శ్రీరాములు, గంట్ల నరేంద్రసాగర్, మలిగె రాజు, బాలకృష్ణ, గోశిక సత్యం, ఇట్టబోయిన మల్లేశం, గుణమోని జానీ, కల్లెం మల్లేశ్, బుడ్డ మల్లికార్జున్ పాల్గొన్నారు.

వామపక్ష,ప్రజాస్వామ్య వాదులనే గెలిపించండి

నవతెలంగాణ-గుండాల



అవకాశవాద రాజకీయాలు చేస్తున్న, బూర్జువా పార్టీలను ఓడించి, నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై,ఉద్యమాలు నిర్వహిస్తున్నా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, విధానాలను చట్టసభల్లో నిలదీసేందుకు, వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక వాదులను, గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలకు పిలుపు నిచ్చారు.మోత్కూరులో,సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి, కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకే మేలు చేశాయని పేదలను పట్టించుకున్న పరిస్థితి లేదని విమర్శించారు. ప్రజలను, కార్మికులను, ఉద్యోగులను నిర్లక్ష్యం చేసే ఇలాంటి బూర్జువా పార్టీలను ఓడించి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్నవామపక్ష,ప్రజాస్వామ్య, లౌకిక వాదులను,ప్రజలగొంతు వినిపించేందుకు చట్టసభల్లో పాలకులను నిలదీసేందుకు చట్టసభలకు పంపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్,కొంపల్లి ముత్తమ్మ, ఏన్నం వెంకట్ రెడ్డి,కొంపల్లి గంగయ్య,మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ డిక్లరేషన్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఏఐసీసీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్, టీపీసీసీ అధ్యక్షులు వేముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారం భువనగిరి పట్టణ స్థానిక మదీనా మజీద్ వద్ద మైనార్టీ డిక్లరేషన్ పీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ ఆధ్వర్యంలో మైనార్టీ డిక్లరేషన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి మైనార్టీలందరూ మైనార్టీ డిక్లరేషన్కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ రాసేద్ హుస్సేన్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బాబా, సేవాదళ్ జిల్లా కార్యదర్శి, యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఫయాజ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన ఎంపీటీసీ మల్లేశ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేష్ భూ నిర్వాసితుల తరఫున శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వపురం రిజర్వాల్లో భాగంగా తిమ్మాపురం గ్రామం పూర్తిగా ముంపుకు గురవుతుందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నామినేషన్ వేసినట్లు తెలిపారు. గతంలో అధికారులు భూ నిర్వాసితుల నుంచి భూమిని తీసుకునేటప్పుడు కబ్జాలో ఉన్న వారికి భూమికి డబ్బులు ఇస్తామని చెప్పి, తీరా అవార్డు ప్రకటించే సమయంలో పట్టా ఉన్నవారికి అని చెప్పడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వం సరైన విధంగా భూ నిర్వాసితులకు న్యాయం చేయలేదు అన్నారు. ఆయన వెంట జిన్న కిష్టయ్య లింగాల పాండు, తోటకూర పాండు , జిన్న బాలయ్య,జిన్న నరసింహ, పీన్నం ఆంజనేయులు, తోటకూర రమేష్, రావుల శీను, బిచ్చుల ఎల్లేష్, పిన్నం పాండు, ఇండ్ల మహేష్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతి దేహం లభ్యం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండల పరిధి లోని జలాల్ పూర్ గ్రామ శివారు లో చెట్ల పొదలలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు .పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతి దేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నది. మృతుని వయస్సు30-40 ఏండ్ల మధ్య ఉంటుంది. మృతుని శరీరంపై జెన్జమ్ కలదు .మృతుడు బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, బ్రౌన్ కలర్ బెల్ట్, తలపై చిన్న చిన్న వెంట్రుకలు కలవు మృతుడి ఎత్తు అందాజ 5.8 అడుగులు గా ఉన్నారు. మృత దేహం కుళ్లిన స్థితి లో ఉన్నట్లు పోచంపల్లి పోలీస్ గుర్తించినారు. ఈ మేరకు ఎస్సై విక్రం రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా...?

మొదటిపేజీ తరువాయి...

ఎంపిక విషయంలో ఎంపీలైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి మాటలు చెల్లుబాటు అయినట్టు స్పష్టమవుతుంది. ఉత్తంకుమార్ రెడ్డి తనతోపాటు తన భార్యకు భువనగిరి టికెట్ కుంభం అనిల్ కుమార్ రెడ్డికి టికెట్ ఇప్పించుకున్నారు. చివరి వరకు ఉత్కంఠంగా నిలిచిన తుంగతుర్తి స్థానానికి మందుల సామేల్‌కు టికెట్ రావడంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తంకుమార్ రెడ్డి పాత్ర ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. సూర్యాపేట, మిర్యాలగూడలో కూడా తమ పంతమే నెగ్గించుకున్నారని చెప్పుకుంటున్నారు. సూర్యాపేటలో రేవంత్ రెడ్డి అనుచరుడు పటేల్ రమేష్ రెడ్డికి మిర్యాలగూడలో జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డికి టికెట్ రాకుండా అడ్డుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఇంటి పోరు కలిసొచ్చేనా...

కాంగ్రెస్‌లో ఇంటి పోరుతో ఇబ్బందులు పడుతున్నది. టికెట్ కేటాయింపుల విషయంలో రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తంకుమార్ రెడ్డి ,జానారెడ్డి ,దామోదర్ రెడ్డిల పెత్తనం కొనసాగింది. నకిరేకల్ ,మునుగోడు నియోజకవర్గంలోని ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్‌లో చేర్పించుకొని టికెట్ ఇప్పించుకున్నారు. భార్యా భర్తలైన ఉత్తమ్ కుమార్ రెడ్డి,య పద్మావతి, సోదరులైన కోమటిరెడ్డి బ్రదర్స్ టికెట్లు తెచ్చుకున్నారు. పైగా జిల్లాలో నకిరేకల్, మిర్యాలగూడ, తుంగతుర్తి, భువనగిరి, ఆలేరు, దేవరకొండ నియోజకవర్గం తమకు అనుకూలమైన అభ్యర్థులకు టికెట్లు ఇప్పించుకున్నారు. నాగార్జునసాగర్ లో తన తనయుడు జైవీర్ రెడ్డి కి మొదటి జాబితాబులోనే టికెట్ ఇప్పించుకున్నారు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మాత్రం చివరి వరకు టికెట్ కోసం పోరాటం చేయాల్సి వచ్చింది. జిల్లాలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డిలదే మాట చెలుబాటు కావడంతో రేవంత్ రెడ్డి అనుచరులు అసంతృప్తిగా ఉన్నారు. సూర్యాపేటలో పటేల్ రమేష్ రెడ్డి ఇప్పటికే ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు. మిర్యాలగూడలో జానారెడ్డి వర్గం అనుచరులు బీఎల్ఆర్‌కు సహకరించేది లేదని అలిగి కూర్చున్నారు. బీసీ సామాజిక వర్గానికి అన్యాయం చేశారని కాంగ్రెస్ బీసీ నాయకుడు పగిడి రామలింగ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా మిర్యాలగూడలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ రెండు నియోజకవర్గాల తో పాటు జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కు వర్గ పోరు తప్పేటట్టు లేదు. రెబల్‌గా బరిలో ఉంటే కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూరే ఆకాశముంది. పైగా సీపీఐ(ఎం)తో పొత్తు పెట్టుకోకుండా మోసం చేయడంతో ఆ పార్టీ నాయకులు ఒంటరిగా పోటీ దిగారు. ఉమ్మడి జిల్లాలో సీపీఐ(ఎం) పోటీ చేసే నియోజకవర్గం కాంగ్రెస్‌కు నష్టం కలిగే అవకాశముంది.

భువనగిరి కలెక్టరేట్ దారుణం

●ప్రియుడిని కత్తితో పొడిచిన ప్రియురాలు

●ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే



నవ తెలంగాణ -భువనగిరి రూరల్

కత్తితో ప్రియురాలు దాడి చేసిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...

వ్యవసాయ శాఖలో శిల్ప, మనోజ్ పనిచేస్తున్నారు. శిల్పకు సుధీర్ అనే వ్యక్తితో 2012 వివాహం జరిగింది. ఒక బాబు ఉన్నాడు. రెండు సంవత్సరాల నుంచి భర్తకు దూరంగా ఉంటు మనోజ్ తో రిలేషన్ షిప్ లో ఉన్నట్లు సమాచారం. శిల్ప ఆత్మకూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తుంది. మనోజ్ యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట ఏఈఓ పని చేస్తున్నారు. రెండు నెలల నుంచి మనోజ్ లీవ్ పెట్టి వెళ్లాడు. శిల్పను కలవకుండా తిరుగుతూ తన సెలవులను పొడిగించుకునేందుకు శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంకు వచ్చాడు. మనోజ్ వచ్చిన సమాచారం తెలుసుకొని శిల్పా కలెక్టరేట్ కి వచ్చి మాట్లాడుతుండగా ఇద్దరి మధ్య మాటమాట పెరిగింది. దీంతో మనోజ్ కత్తితో దాడి చేయబోగా శిల్పా ఆ దాడిని అడ్డుకొని అదే కత్తితో మనోజ్ పైన దాడి చేసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మనోజ్ నీ అంబులెన్స్ లో జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

12 నియోజకవర్గాల్లో.. 521మంది ...

మొదటిపేజీ తరువాయి...

అత్యల్పంగా దేవరకొండలో 18 మంది 34 సెట్లు నామినేషన్లు వేశారు. నియోజవర్గంలో నామినేషన్లు దాఖలు అయ్యాయి తాగా ఈనెల 13న వచ్చిన నామినేషన్లకు స్క్రూటి ని చేయనున్నారు ఈనెల 15 వరకు ఉపసంహరణకు గడువు ఉన్నది. ఉపసంహరణ తర్వాత బరిలో నిలిచే అభ్యర్థులు ఖరారు కానున్నారు.

నల్గొండ జిల్లాలో....214 నామినేషన్లు....

మిర్యాలగూడ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు 45 మంది 79 నామినేషన్ సెట్లు వేశారు. నామినేషన్ చివరి రోజైన శుక్రవారం 32 మంది 38 నామినేషన్ సెట్లు దాఖలు చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి, బిజెపి అభ్యర్థి సాధినేని శ్రీనివాసరావు రెండో సెట్ గా నామినేషన్లు వేశారు.నాగార్జున సాగర్ నియోజకవర్గం లో 28 మంది అభ్యర్థులు 57 సెట్ ల నామినేషన్ లు దాఖలు చేశారు. శుక్రవారం 18 మంది నామినేషన్లు వేశారు. దేవరకొండ నియోజకవర్గం లో 18 మంది అభ్యర్థులు 34 సెట్ ల నామినేషన్ లు దాఖలు చేశారు.నకిరేకల్ నియోజక వర్గం లో 33 మంది అభ్యర్థులు 55 సెట్ ల నామినేషన్ దాఖలు చేశారు. నల్గొండ నియోజకవర్గం లో 39 మంది అభ్యర్థులు 72 సెట్ ల నామినేషన్ లు దాఖలు చేశారు. దేవరకొండలో శుక్రవారం 13 మంది అభ్యర్థులు 15 సెట్లు నామినేషన్లు వేశారు .ఈరోజు చివరి నాటికి 32 మంది నామినేషన్లు వేశారు. మునుగోడు నియోజక వర్గం నుండి 51 మంది అభ్యర్థులు 90 సెట్ ల నామినేషన్ లు దాఖలు చేశారు.

సూర్యాపేట జిల్లాలో....265 మంది.....

సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 35 మంది అభ్యర్థులు 45 నామినేషన్లు దాఖలు చేసారు. అలాగే కోదాడ నియోజక వర్గం నుండి 26 మంది 27 నామినేషన్లు వేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గం 32 మంది అభ్యర్థులు 45 నామినేషన్లు దాఖలు చేసారు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గం నుండి 20 మంది అభ్యర్థులు 21 నామినేషన్లు శుక్రవారం వేయగా ఇప్పటి వరకు వ మొత్తం జిల్లాలో అన్ని నియోజకవర్గాలను కలుపుకొని 265 మంది మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 42 మంది

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి ఆలేరు నియోజకవర్గాలు ఉన్నాయి. భువనగిరి నియోజకవర్గం లో ఇప్పటి వరకు 29 మంది 44 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం 13 మంది 17 సెట్లు నామినేషన్లు వేశారు. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం 31 మంది 49 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు శుక్రవారం 14 మంది 25 సెట్లు నామినేషన్లు వేశారు.



జిల్లాకు వచ్చిన జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ మహేశ్వరన్....

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఎన్నికల నేపథ్యంలో భాగంగా జిల్లాకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన డాక్టర్ సిఎన్ మహేశ్వరన్ కి శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పూల మొక్కతో జిల్లా అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు పూల బొకేతో స్వాగతం పలికారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం

మొదటిపేజీ తరువాయి...

మల్లు లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలుగా అరి బండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి పనిచేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారన్నారు. నాడు రహదారుల అభివృద్ధి,గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు వారు చూపిన చొరవ ప్రజలు నేటికీ మరువలేకపోతున్నారన్నారు .సాగు తాగునీటి రంగాల్లో సైతం చేసిన కృషి నేటికీ తగిన ఫలితాలు ప్రజలకు అందుతున్నాయన్నారు . తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్లయితే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు. స్థానికంగా గల పరిశ్రమలలో నిరుద్యోగులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఆమె హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్ పట్టణంలో ప్రధాన రహదారి నిర్మాణం , పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయడంతో పాటు వాటి ఇండ్ల నిర్మాణం చేపడుతామన్నారు. వివిధ రంగాల కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారానికి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రతి పోరాటంలో తాను పాల్గొన్నానని ప్రజలు గుర్తించాలని కోరారు. రైతులు పండించిన పంటలను నిలువ చేసుకునేందుకు శీతల గిడ్డంగుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని లింకు రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీతో హుజూర్‌నగర్ పట్టణం ఎరుపెక్కింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి ఇందిరా సెంటర్ మీదుగా గాంధీ పార్క్ వరకు ప్రధాన రహదారిపై నిర్వహించిన భారీ ర్యాలీ ప్రజలను అలరించింది. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇందిర,ఐద్వా రాష్ట్ర నాయకురాళ్లు జ్యోతి, ప్రభావతి, పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, పారపల్లి శేఖర్‌రావు, కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వి. సైదులు, వేల్పుల వెంకన్న, నరసింహారావు మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, టౌన్ కార్యవర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన, రేపాకుల మురళి, నర్సింగ్ లింగమ్మ, సొసైటీ డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకటచంద్ర ,నూకల లక్ష్మీనరసింహ, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, పాశం వెంకట నారాయణ ,తురక వీరయ్య, చింతకుంట వీరయ్య, శీలం సాంబయ్య, జి.శ్రీను, చందాల భిక్షం, నెట్టే వెంకటేశ్వర్లు, అన్నమనేని మాధవరావు, మాటూరి నరసింహ చారి, బొమ్మగాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సి విజన్ యాప్ ద్వారా ఇప్పటివరకు 39 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. అందులో 16 ఫిర్యాదులు ప్రజలు కేవలం నామమాత్రంగా ఫిర్యాదు చేశారని, 15 మాత్రం పార్టీలకు సంబంధించి గుర్తులు, పోస్టర్లు తొలగించాలని కంప్లైంట్ రాగా వాటిని తొలగించినట్టు తెలిపారు. ఎన్నికల ఫిర్యాదులకు సంబంధించి 1950 నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 123 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులలో ఎక్కువగా ఓటర్ ఐడి కార్డు గురించి, ఓటు పత్రాల గురించి ఎక్కడ తీసుకోవాలి ఎక్కడ వేయాలి అనే కంప్లైంట్స్ రాగా పరిష్కరించినట్టు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 2,81362 మంది ఓటర్లు..నియోజకవర్గంలో 2, 81, 362 మంది ఓటర్లు ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ప్రచురించగా కొత్తగా 5579 మంది చేరినట్లు, మొత్తం 2, 87, 241 ఓటు నమోదైనట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గం లో 2,27,738 ఓటర్లు నోటిఫికేషన్ నాటికి ఉండగా, కొత్త 5529 మంది ఓటు హక్కు నమోదు చేసుకోగా మొత్తం 2, 33,267 మంది ఉన్నట్లు తెలిపారు. ఇందులో 18 నుంచి 19 ఏండ్ల యువకులు 3431 మంది ఉన్నట్లు తెలిపారు . పోస్టల్ బ్యాలెట్ వికలాంగులకు, ఎలక్షన్ ఆఫీసర్లకు సంబంధించి, ఫారం అందజేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు ఫ్రీ అండ్ ఫేర్ పోలింగ్లో భాగంగా మూడు కోట్ల 30 లక్షల 38వేల క్యాష్, ఐదు కేజీల బంగారం మూడు కేజీల సిల్వర్ను సీజ్ చేసినట్లు తెలిపారు. సుమారు లక్షా 11 వేల మీటర్ల మద్యం ను వీటి విలువ 6 కోట్లా 78 లక్షలు ఉంటుందని తెలిపారు. అప్పిల్ కమిటీకి ఇప్పుడు వరకు 74 ఫిర్యాదులుగా 73 పరిష్కరించినట్టు తెలిపారు. అందులో ఒకటి పది లక్షలకు పైగా నగదు ఉండటంతో ఇన్కమ్ టాక్స్ వారికి రిపోర్టు చేసినట్లు తెలిపారు. మిగతా మూడు కోట్ల 22 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు.అభ్యర్థులు ప్రచారానికి సంబంధించిన అనుమతిని సువిధ యాప్ లో తీసుకోవచ్చు. జిల్లాకు ఎక్షనల్ అబ్జర్వర్‌గా డాక్టర్ సీఎం మహేశ్వరన్ రావడం జరిగిందని తెలిపారు. ఎక్స్పెంట్ నేచర్ అబ్జర్వర్‌గా కేష్ కుమార్, పోలీస్ శాఖ అబ్జర్వర్‌గా మరొకరు రానున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ సిటిజన్స్ తమ ఫిర్యాదులను చేయవచ్చన్నారు. ఈ నెల 30న ప్రజలందరూ ఓట్లు వేయాలని, ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీసీపీ రాజేష్ చంద్ర పాల్గొన్నారు.

మునుగోడు గడ్డ కమ్యూనిస్టుల అడ్డా

- హామీల అమలులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- ప్రకృతి సంపద పెట్టుబడుదారులపరం
- ఏటా రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ ఏమైంది ?
- సీపీఐ(ఎం) బలపరిచిన దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలి
- కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చండూరు

మునుగోడు గడ్డ అంటేనే కమ్యూనిస్టుల అడ్డా అని



మళ్లీ చరిత్రను పునరావతం చేసే విధంగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త దోనూరి నర్సిరెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో శిలా అనసూయ శంకర్రావు ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అధ్యక్షతన ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన మునుగోడును ఎర్రగొండగా చెప్పుకునే విధంగా మహనీయులు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. యాద్రాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంహిగిర్ మాట్లాడుతూ,కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బ తినే విధంగా ప్రసంగాలు ఇస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పేందుకు కమ్యూనిస్టులు నడుం బిగించి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు . గత పది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్రాలను పాలిస్తున్న బిజెపి బిఆర్ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త కొత్త హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు చెందాల్సిన పకృతి సంపదను పెట్టుబడుదారులకు చౌక ధరల్లో పెట్టుబడుదారులకు కట్టబెట్టడంతో పెట్టుబడుదారులు ధరలు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరిగే విధంగా ప్రభుత్వాలు 300కు ఉన్న గ్యాస్ సిలిండర్ 12 వందల కు పెంచడంతో పేద ప్రజలు కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రతి సంవత్సరం నిరుద్యోగుల సమస్యలను తీర్చేందుకు రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి 10 సంవత్సరాలలో 20 కోట్ల నిరుద్యోగుల భర్తీ ఎక్కడ చేశావో చూపించాలని కేంద్ర ప్రభుత్వానికి సవాలు విసిరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారతాయని ఆశించిన పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి , డబల్ బెడ్ రూమ్ వంటి పథకాలను ఆశ చూపి పేద ప్రజలను నిట్టున ముంచారని ధ్వజమెత్తారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించకుండా దళిత బందు పథకం ఆశ చూపి మరోసారి పేద ప్రజలను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పెద్ద కుట్ర కు తెరలేపిందని అన్నారు . రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పరికరాలను , విత్తనాలను అందించకుండా రైతుబంధు పథకాన్ని అడ్డం పెట్టుకొని రైతులను మోసం చేస్తున్నదని ఆరోపణ చేశారు. ప్రజా సమస్యలను విస్మరించి పాలిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు.. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ అండగా ఉండే కమ్యూనిస్టు పార్టీలకు జరుగుతున్న యుద్ధం అని అన్నారు . ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సీపీఐ(ఎం) ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.అంతకుముందు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.తన రెండో నామినేషన్ సెట్టును ఎన్నికల అధికారి దామోదర్‌రావుకు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 19 నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) బరిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, యాద్రాద్రి భువనగిరి జిల్లాకార్యదర్శి ఎండి జాంహిగిర్, మునుగోడు సీపీఐ(ఎం) అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, నాగిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుచాపల మారయ్య,కర్నాటి మల్లేశం,నాంపల్లి చంద్రమౌళి, బూరుస కృష్ణారెడ్డి, బండారి నరసింహ, గుంటజు శ్రీనివాస చారి, దొడ్డ యాదిరెడ్డి, మిర్యాల భరత్, ఏర్పుల యాదయ్య, మొగుదల వెంకటేశం, గంగాదేవి సైదులు, జెర్రిపోతుల ధనంజయ గౌడ్, బొట్టు శివకుమార్, వరికుప్పల ముత్యాలు పాల్గొన్నారు.

ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు

- కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపించాలి
- ప్రజల గొంతును వినిపిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుల రాష్ట్రంగా మారిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో సీపీఐ(ఎం) నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులు నామినేషన్ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ ప్రస్తుతం రూ.5 లక్షల కోట్ల అప్పులో కూరుకు పోయిందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీసింది మార్క్సిస్టు నాయకులు నర్రా రాఘవరెడ్డి అని పేర్కొన్నారు. జిల్లాలో ఏ ఒక్క లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదన్నారు. దళితులకు మూడు ఎకరాలు, దళిత బంధు, బీసీ బందు, గృహాలక్ష్మి కేవలం ఓట్ల కోసమే వాడుకుందన్నారు. అందుకనే ప్రజల పక్షాన నిలబడే



నిలదీసే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని కోరారు.

నకిరేకల్ గడ్డ ఎర్రజెండా అడ్డా : తుమ్మలవీరారెడ్డి

నకిరేకల్ గడ్డ ఎర్రజెండా అడ్డ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరా రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో 50 ఏళ్ల పాటు కమ్యూనిస్టుల పాలించిన చరిత్ర ఉందన్నారు. కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ధర్మ బిక్షం, నోముల నరసింహయ్య ప్రజల పక్షాన నిలబడి చట్టసభల్లో ప్రజల గొంతును వినిపించారని తెలిపారు. ఇప్పుడున్న అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు చిరుమర్తి లింగయ్య, వేముల వీరేశం కేవలం వ్యక్తిగత దూషణలు, గొడవలు తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోవడంతో ప్రజల గొంతు మూగబోయిందన్నారు. విద్యా, వైద్యం, పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ప్రజల పక్షాన నిలిచే ఎర్రజెండాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ప్రజల గొంతును వినిపిస్తా : అభ్యర్థి బొజ్జ చిన్నవెంకులు

నియోజకవర్గ ప్రజలు సిపిఎం పార్టీ కి ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజల గొంతునై చట్టసభల్లో వినిపిస్తానని బొజ్జ చిన్న వెంకులు అన్నారు.. చట్టసభల్లో నర్రా రాఘవరెడ్డి గారి వారసత్వన్ని కొనసాగిస్తానని తెలిపారు. అవకాశ వాద రాజకీయాలకు తావు లేకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిట్ట నగేష్, ఎస్.ఆర్. వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, పెంజర్ల సైదులు, జల్లెల పెంటయ్య, అవిశెట్టి శంకరయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, జిట్ట సరోజ, మల్లం మహేష్, ఆరూరి శ్రీను, లూర్దు మారయ్య, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయన్న, వంటపాక వెంకటేశ్వర్లు, మల్లయ్య , సాకుంట్ల నరసింహ, లకపాక రాజు, ఒంటెపాక కృష్ణ, నాగమణి, ఉపేందర్, అంజయ్య ఆది మల్ల సుధీర్ పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకం కావాలి

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సంపాదించుకోవాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్, యాదవ్ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు.శుక్రవారం స్థానిక సుమంగళీ ఫంక్షన్‌హాల్‌లో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా యాదవుల రాజకీయ అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జానయ్యయాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు మనం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదంటే, అందుకు ప్రధాన కారణం మనల్ని వేరే వాళ్ళు పాలించడమేనన్నారు.మన పాలన మనం చేసుకోవడానికి ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, బీసీలంతా ఏకమై బహుజన పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.అభివృద్ధి కోసం ఎవరినో మారాలని చెప్పడం కాదని మనం మారి, మనం చైతన్యవంతులైనప్పుడే అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుల విభజన పేరుతో వేరు చేయాలని చూస్తున్న అగ్ర నాయకులకు బహుజనులంతా కంకణబద్ధులై బీఎస్పీని గెలిపించుకోవాలని కోరారు.నిత్యావసర సరుకుల ధరలు పెంచి కేవలం రూ.2000 పింఛన్ ఇచ్చి కేసీఆర్ ఇంటికి పెద్ద కొడుకు ఎలా అయ్యాడో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం యాదవుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో సుమారు 2 లక్షల31 వేల ఓట్లుండగా అందులో కేవలం15 వేల ఓట్లు ఉన్న అగ్రకులాల నాయకులు పాలన చేపడుతున్నారని తెలిపారు.తనకు ఓటేసి గెలిపించడం ద్వారా రానున్నరోజుల్లో బహుజనులకు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కాకుండా ఆత్మబలం, ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో విద్యావంతుల వేదిక సభాధ్యక్షులు సుంకరబోయిన రాజుయాదవ్, విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుతాయాదవ్, రాష్ట్ర కార్యదర్శి మాంద్ర మల్లయ్యయాదవ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు అల్లి వేణుయాదవ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బీడ రమేష్, లీగల్ సెల్ ట్రెజరర్ అలిశెట్టి రేణుక యాదవ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆనంద్‌యాదవ్, బుడిగ మల్లేష్‌యాదవ్, తగుల జనార్దన్‌యాదవ్, జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పుల లింగయ్య యాదవ్, ఎంపీటీసీ ఉప్పల మల్లయ్య యాదవ్, పాల్వాయి రవియాదవ్, జటంగి సురేష్‌యాదవ్, కుంబ వెంకన్నయాదవ్, జటంగి సమ్మయ్యయాదవ్, దేశబోయిన సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులకు పట్టం కట్టండి

- మట్టిపెల్లి సైదులును అత్యధిక మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-కోదాడరూరల్



అవకాశవాద పార్టీలకు కాకుండా ప్రశ్నించే గొంతు అయిన సీపీఐ (ఎం)కు ఓటు వేసే గెలిపించాలని సీపీఐ(ఎం) నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రి శ్రీరాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోనీ సుందరయ్య భవన్ లో సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి మట్టిపల్లి సైదులు నామినేషన్ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఐ (ఎం)కు ఓటు వేస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అప్పుడు వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బూర్జువా పార్టీలకు సీపీఐ(ఎం) ముళ్లకర్ర లాంటిదన్నారు. అవకాశవాద పార్టీలకు గుణంపాఠం చెప్పాలన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా సిపిఎం పార్టీ మాత్రమే నన్నారు .డబ్బులు సంపాదించుకొని,ఆ డబ్బులను ఏం చేసుకోవాలో అర్థం కాకుండా ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని,దేశాన్ని రక్షించుకోవాలంటే బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీ, జనసేన పార్టీలను గెలిపించకూడదన్నారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరంఉందన్నారు. పదవులను అనుభవించడానికి కాదువాటి కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదన్నారు.అత్యధిక ఓట్లు సాధించి సీపీఐ(ఎం)కు ఉన్న బలాన్ని రుజువు చేయాలని కోరారు.సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ కమ్యూనిస్టులు లేని లోపం నేడు శాసనసభలో కనిపిస్తుంద అందుకోసం కోదాడ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి అయిన తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తుందన్నారు.ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసన సభరూపురేఖలే మారి పోతాయన్నారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతులవేదికగా మారిందని తెలిపారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్ల కర్రలాగా సిపిఎం పని చేస్తుందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) కార్యాలయం నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారికార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు రిక్షా తొక్కి కార్యకర్తలో ఉత్సాహం నింపారు. ఖమ్మం క్రాస్‌రోడ్‌లో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరిగోవింద్, దేవరం వెంకటరెడ్డి,బెల్లంకొండ సత్య నారాయణ,మిట్టగడుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జె నరసింహారావు, మద్దెల జ్యోతి, పులుసు సత్యం, షేక్ సైదా హుస్సేన్, మునగాల ఆ పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మోతే మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి చినరాములు, నాయకులుదాసరి శ్రీనివాస్, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, మరియన్న, కాసాని కిషోర్, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, బచ్చల కూర స్వరాజ్యం, డాక్టర్ సూర్య నారాయణ, గుంటగాని ఏసు, కిన్నరపోతయ్య, వేనేపల్లివెంకటేశ్వరరావు, బూడిద లింగయ్య, తుమ్మ సతీష్, నారసాని వెంకటేశ్వర్లు, కొల్లూరి బాబు పాల్గొన్నారు.

నవతెలంగాణ

చివరి తేదీన 26 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులు 26 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో సీపీఐ(ఎం) నుండి మల్లు లక్ష్మి, నాగారపు పాండు, బీజేపీ నుండి చల్లా శ్రీలతరెడ్డి, ఏఐఎఫ్‌బీ నుండి పిల్లుట్ల రఘు,ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కుక్క డపు వెంకటేశ్వర్లు ,పోతురాజువిజయ్, సపావత్ మధు, జాజుల శ్రీనాథ్, గంగిరెడ్డి కోటిరెడ్డి,తండు ఉపేందర్, చిలక రాంబాబు,పి.సత్తి, మచ్చ రాంబాబు, బానోత్ నాగేశ్వరరావు, బండారు నాగరాజు, అంజనపల్లి రవి, మోర్తాల వెంకటరెడ్డి,బాదె నర్సయ్య, వై.సురేష్, నందిపాటి జానయ్య, మేడి రమణ, యోగా తులసి నుండి పసులపాటి వీరయ్య ,డెమోక్రటిక్ పార్టీ నుండి తిమ్మారెడ్డి సైదారెడ్డి,బీఎంపీ పార్టీ నుండి కేతావత్ కిషన్‌నాయక్ నామినేషన్లు దాఖలు చేశారు.

40 మంది అభ్యర్థులు 70 సెట్ల నామినేషన్లు దాఖలు

హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి వివిధ పార్టీల నుండి,ఇండిపెండెంట్ అభ్యర్థులు అంతా కలిపి 40 మంది అభ్యర్థులు 70 సెట్ల నామినేషన్ దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి జగదీశ్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి 33 మంది అభ్యర్థులు 48 నామినేషన్లు దాఖలు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థులుగా మొత్తం 33 మంది అభ్యర్థులు 48 నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నామినేషన్లకు చివరి రోజు అయిన శుక్రవారం రోజున కాంగ్రెస్ అభ్యర్థిగా మందుల సామేల్, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున కోతి ఇందిర, ఇండిపెండెంట్ అభ్యర్థిగా అన్నెపర్తి జ్ఞాన సుందర్, బీఆర్ఎస్ తరపున డాక్టర్ గాదరి కిషోర్ యొక్క మూడవ సెట్‌ను రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం నుండి కూరం లింగయ్య, బహుజన సమాజ్ నుండి బొడ్డు కిరణ్, ధర్మ సమాజ్ పార్టీ నుండి దాసరి బాలస్వామి, గడ్డపాటి నరేష్, బీజేపీ నుండి కడియం రామచంద్రయ్య, దళిత బహుజన నుండి ఇటికాల సతీష్, స్వతంత్ర అభ్యర్థులుగా గూడపూరి సంజీవ, సురేందర్ నక్కల,ఇటికాల చిరంజీవి,రెడ్డిమల్ల సుజన, భాషపంగు భాస్కర్, అరవిందకుమార్, సిరపంగి, పందిరి కృష్ణ, చాగంటి రాములు,ఏశమల్ల రవి ప్రసాద్, ఈదుల వీర పాపయ్య మొత్తం 20 మంది అభ్యర్థులు,21 నామినేషన్ పత్రాలు దాఖలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన బీఆర్ఎస్ ప్రచార సభలు

నవతెలంగాణ-మునగాల

బీఆర్ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కోరుతూ శుక్రవారం ఆపార్టీ నాయకులు గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ పార్టీ మండల అద్యక్షులు తొగరు రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ కు ఓటేస్తే ప్రజలకు కష్టాలు తప్పవని హెచ్చరించారు.ఓట్ల కోసం ఎన్నికల సమయం లో కనిపించే కాంగ్రెసోల్లను నమ్మవద్దని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. మల్లయ్య యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టి గా కృషి చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ము కుందాపురం జగన్నాధపురం, గణపవరంనర్సింహుల గూడెం, రేపాల, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికల విధులు పారదర్శకంగా బాధ్యతా యుతంగా నిర్వహించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ అనంతగిరి మండలాల ఓపీఓలకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉన్నత అధికారులు తీసుకునే శాఖ పరమైన చర్యలకు గురవుతారన్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సిబ్బంది ఫామ్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మారిన నిబంధనల ప్రకారం రెండవ శిక్షణలో కేటాయించబడిన శిక్షణ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు డి వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్ రెడ్డి ,ఎండి హమీద్,చందా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎలిశెట్టి గోపాల్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-తుంగతుర్తి

.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఎలిశెట్టి గోపాల్ సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆయన మృతదేహంపై ఆయన ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండలకమిటీసభ్యులు గడ్డం ఎల్లయ్య,జాజుగాల్ల ముత్తయ్య,శాఖ కార్యదర్శి గుడిపాటి వెంకయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టికెట్లు, నామినేషన్ల ఘట్టం

షురూ కానున్న యుద్ధపోరు

- ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద
- సీపీఐ(ఎం) నుండి మల్లులక్ష్మీ, మట్టిపల్లిసైదులు పోటీ
- బీఎస్పీ అభ్యర్థిగా వట్టె జానయ్యయాదవ్
- సింహం గుర్తు పై పటేల్ రమేశ్‌రెడ్డి రెబెల్ గా బరిలో
- చెలరేగుతున్న అసంతృప్తి జ్వాలలు

నవతెలంగాణ-సూర్యాపేట



రెండు నెలల నుండి అన్ని పార్టీలలో కొనసాగుతున్న టికెట్ల పంపిణీ జాతరతో పాటు నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది.కొన్ని రోజుల నుండి టికెట్ల వేటలో ఆశావహులు చేయని ప్రయత్నాలు లేవు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టుకుని నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉన్న నాయకులకు టికెట్ల కేటాయింపులో నిరాశే ఎదురైంది. దీంతో వారు కన్నీరు మున్నీరయ్యారు.కార్యకర్తలు మాత్రం ఆగ్రహంతో ఆందోళన చేశారు. ఇప్పటికీ కొంతమంది టికెట్ వస్తుందని ఆశించారు. కానీ ప్రధాన పార్టీలన్ని టికెట్లను ప్రకటించడంతో ఇంకా ఆశ చావని కొంత మంది ఆశావహులు తమకు నామినేషన్ల చివరి వరకు బీఫామ్ వస్తుందని ఆశతో ఎదురుచూసి రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.ఈ క్రమంలో జిల్లాలో బీఆర్ఎస్,కాంగ్రెస్, సీపీఐ(ఎం),బీఎస్పీ, బీజేపీలు తమ పూర్తి స్థాయి జాబితాలను ప్రకటించాయి.ఒక్కో పార్టీ జాబితాలను విడతలవారీగా ప్రకటించుకుంటూ వచ్చాయి.జిల్లాలో ఉన్న నాలుగు స్థానాలకు కూడా అన్ని పార్టీల వారు అభ్యర్థులను ప్రకటించడంతో ఎన్నికల వాతావరణం జిల్లాలో వేడెక్కింది. ప్రధానంగా బిఆర్ఎస్ పార్టీలో చూసుకుంటే సూర్యాపేట నుండి మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి నుండి గాదరి కిశోర్‌కుమార్, హుజూర్‌నగర్ నుండి శానంపూడి సైదిరెడ్డి, కోదాడ నుండి బొల్లం మల్లయ్యయాదవులకు టికెట్ కేటాయించి బీఫామ్‌లను కేసీఆర్ అందజేశారు.అదేవిధంగా కాంగ్రెస్ నుండి సూర్యాపేట అభ్యర్థిగా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, తుంగతుర్తి నుండి మందుల సామేలు, కోదాడ నుండి పద్మావతి ,హుజూర్‌నగర్ నుండి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు.ఇక సీపీఐ(ఎం) నుండి కోదాడ అభ్యర్థిగా మట్టిపెల్లి సైదులు,హుజూర్‌నగర్ నుంచి మల్లు లక్ష్మీ లు పోటీ చేస్తున్నారు.అదేవిధంగా బీఎస్పీ సూర్యాపేట అభ్యర్థిగా వట్టె జానయ్య యాదవ్, బీజేపీ సూర్యాపేట అభ్యర్థిగా సంకినేని వెంకటేశ్వరరావు,తుంగతుర్తి అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య, కోదాడ నుండి జనసేన అభ్యర్థి సతీష్‌రెడ్డి, హుజూర్‌నగర్ నుండి శ్రీలత రెడ్డి లు బీజేపీ నుండి పోటీలో వున్నారు.కాగా కాంగ్రెస్‌లో టికెట్ ఆశించి బంగపడిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీకి చెందిన సింహం గుర్తుపై రెబెల్ గా పోటీ చేస్తున్నారు.అదేవిధంగా ఇదే గుర్తుపై హుజూర్‌నగర్ నుండి పిల్లుట్ల శ్రీనివాస్ బరిలో ఉన్నారు.ఈ రకంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంతో జిల్లాలో యుద్ధభూమి షురూ అయింది. ఇప్పటివరకు టికెట్ల ఉత్కంఠ కొనసాగిన క్రమంలో అభ్యర్థుల పూర్తి ప్రకటనతో ఇక జిల్లాలో యుద్ధరంగానికి ఆయా పార్టీల అభ్యర్థులు సిద్ధపడుతున్నారు.అదేవిధంగా ప్రధాన పార్టీలలో టికెట్లను ఆశించిన వారు రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.వీరి బెడద అన్ని పార్టీలలో నెలకొంది. ప్రధానంగా ఇంటి పోరు కాంగ్రెస్‌లో అధికంగా ఉంది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లో చూసుకుంటే జగదీశ్‌రెడ్డికి బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ నుండి తుంగతుర్తిలో గాదరి కిషోర్‌కుమార్‌కు కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు నుండి ఇబ్బందులు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా కాంగ్రెస్‌లో సూర్యాపేట నుండి అభ్యర్థి దామోదర్‌రెడ్డికి సింహం గుర్తుపై పోటీ చేస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి రెబల్‌గా నామినేషన్ వేయడంతో తలనొప్పిగా మారింది. తుంగతుర్తిలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మందుల సామేలుకు టికెట్ ఇవ్వడంతో ఇక్కడే టికెట్ ఆశించిన రెండు డజన్ల మంది ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.కాగా అద్దంకి దయాకర్ మాత్రం తాను మనస్ఫూర్తిగా మందుల సామేలుకు మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు.అదేవిధంగా హుజూర్‌నగర్‌లో మాత్రం సైదిరెడ్డి మాత్రం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీలతరెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉండడంతో రెబల్ బెడద తప్పట్లేదు. కోదాడ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కు మాత్రం అసంతృప్తి వాదులు కాంగ్రెస్‌లో చేరడంతో రెబెల్స్ బెడద తప్పింది.ఈ క్రమంలో జిల్లాలో నామినేషన్ల ఘట్టం ముగియడంతో అభ్యర్థుల మధ్య బాహుబలి యుద్ధభేరి ప్రారంభం కానున్నది. దీంతో జిల్లా అంతటా ప్రచార రథాలు, అగ్రనాయకుల సభలు, సమావేశాలు, రోడ్ షోలతో అట్టడుగు నున్నది. ఇంకా ప్రచారం చేయడానికి 18 రోజుల గడువు మాత్రమే ఉండటంతో అభ్యర్థులు తమ ప్రచార అస్త్రాలను సిద్ధం చేసుకొని పార్టీ నాయకులు ,కార్యకర్తలతో పాటు కుటుంబ సభ్యులను కూడా ప్రచారంలోకి తీసుకెళ్తున్నారు.ఈ క్రమంలో గత 2018 ఎన్నికల్లో పోటీ చేసిన పాత మొహాలే తిరిగి పోటీ చేస్తుండడంతో వీరి మధ్య భీకర పోరు ముమ్మందు ఏ విధంగా ఉండనున్నదో వేచి చూడాలి.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మాజీ ఎంపీటీసీ రూపావత్ కౌసల్య బీఆర్ఎస్ నుంచి,ఆటోనగర్ సంబంధించిన మెకానిక్‌లు సోమాచారి, నాగరాజు, శ్రీను, నాజర్, అక్బర్, సైదులు, నరేందర్, 36 కుటుంబాల వారు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.వారికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం చిన్నవెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రకాష్, నాగయ్య, నాయకులు పాండునాయక్,సీపీఐ జిల్లా నాయకులు ధనుంజయ నాయుడు, మాజీ ఎంపీటీసీలు అజయ్, ఖాదర్‌ఖాన్, కిరణ్‌నాయక్, కత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని ప స్తాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్,బీజేపీలకు రాజీనామా చేసి గ్రామ ఎంపీటీసీ బండ గొర్ల నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో శుక్రవారం చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఎంపీటీసీ బండ గొర్ల నరేష్ ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ చిత్తలూరి రమేష్ మద్దెల భద్రయ్య వడ్లకొండ వెంకన్న వడ్లకొండ వేణు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బుక్క శ్రీనివాస్, కంటే అంజయ్య, సైదులు ,వెంకట రామనర్సయ్య, జక్కి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

మిరపతోటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలంలోని రావులపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు మిరప తోటలను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కేవీకే, ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్.నరేష్, స్రవంతి మాట్లాడారు.ఎండుతెగులు నివారణ గురించి అవగాహన కల్పించామని తెలిపారు. ప్రస్తుతం మిరపలో ఎండు తెగులు సమస్య నివారణకి ట్రైకోడెర్మా సుడోమోనా 10 గ్రాములు లేదా ఉధృతి ఎక్కువగా ఉంటే రసాయన మందులు అయినా మెటలాక్సిన్ం మ్యాంకోజెబ్ (రెడోమీల్ గోల్డ్) మందును ఒక లీటర్ నీటికి 2 లీటర్ల చొప్పున లీటర్ నీటితొ కలిపి చెట్టు పాదుల్లో 100శాతం చొప్పున పోయాలన్నారు.



మిరపలో జీవన ఎరువుల ప్రాముఖ్యత, ఎరువులు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించారు.సస్య రక్షణ శాస్త్రవేత్త, డి.ఆదర్శ్ మట్లాడుతూ మిరప లో తామర పురుగులు, నల్లి, తెల్లదోమ ఆశిస్తుందని,వాటి నివారణకు రైతులు ఎకరానికి 50-100 జిగురు అట్టలు(పసుపు, నీలం, తెలుపు రంగులు) అమర్చుకోవాలని తెలిపారు.వేపనూనె 10,000 పీపీఎం 3 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.వీటిని పిచికారీ చేసినచో తల్లిపురుగులు గుడ్లు పెట్టకుండా నివారిస్తుందన్నారు.సోలార్ దీపపు ఎరను అమర్చుకున్నట్లైతే అన్ని రకాల రసం పీల్చే పురుగులు,రెక్కలపురుగులు ఆ వెల్తురుకి ఆకర్షింపబడి, చనిపోతాయన్నారు.తదుపరి వాటి నివారణకు జీవనియంత్రణ శిలింద్రాలైన బవేరియా బాసియానా, వర్టిసీలియమ్ లెకాని 5 మి.లీ. లీటరు నీటిలో వేపనూనెతో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా పురుగుఉధృతిని కొంతవరకు తగ్గించుకోవచ్చన్నారు. ఉద్యాన అధికారి, వి. స్రవంతి మాట్లాడుతూ మండల రైతులందరూ సామూహికంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడంతో ఇందులో ఆశించే పురుగుల నుండి నివారించుకోవచ్చన్నారు.రైతులందరూ కేవలం రసాయన ఎరువులు మీదే ఆధారపడకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బాలు, వెంకన్ననరేష్ పాల్గొన్నారు.

ఆలేరు అభివృద్ధి ప్రదాత సునీతమ్మకు మరో అవకాశం కల్పించండి



నవతెలంగాణ- రాజాపేట

తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులని ఎదుర్కొని తెలంగాణ ఏర్పాటు తర్వాత ఈ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలుపొంది అహర్నిశలు కృషి చేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి హ్యాట్రిక్ అవకాశాన్ని కల్పించాలని బీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ కోరారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న సునీతమ్మకు మరోసారి అవకాశం ఇస్తేనే ఆలేరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, మాజీ సర్పంచ్లు గుర్రం సిద్ధిరాములు రామిల్ల నరేందర్ సీనియర్, నాయకులు కటకం వెంకటేశం , చెన్న నర్సింగరావు, నల్ల అశోక్, కటకం చిన్న వెంకటేష్, భోగ రాజు, రాసూరు నరసయ్య యువ నాయకులు పులి నవీన్, కొమ్మగాని రాజు, తండా సిద్ధులు, పిట్టల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు .

అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భూమి,భుక్తి,విముక్తికోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎన్‌డిఆర్, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. ఆలేరులో అమరవీరుల వర్ధంతి సభ పార్టీ జిల్లా కార్యదర్శి పంగ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు పంగ వరలక్ష్మి , పంగ. అంజయ్య, వస్పరి. బాలమల్లేష్ , కొత్తపేట చంద్రయ్య ,జలపు రామ్ రెడ్డి, కోలా.అనిత, నేమిలే రాజు, గట్టికోపుల స్వామి,లక్ష్మి. నర్సయ్య, నాగరాజు, సరిత,సంధ్య, నాగమణి, లక్ష్మయ్య, రమేష్, సాయిలు తదితులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం సీజ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి నేటి వరకు భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మిన మద్యంలో సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సిఐ బి నాగిరెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 87 కేసులు నమోదు చేసి 38 మందిని అరెస్టు చేసినట్లు, 154 మందిని బైండోవర్ చేసి, 414 లీటర్ల మద్యం ను సిజ్ చేసినట్లు, ఒక కారణం ఒక బైకును సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేయబడిన మద్యం, వాహనాల విలువ సుమారు 39 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ఎలక్షన్ నేపథ్యంలో ఎక్కడైనా మద్యం విలువలు ఉన్నట్లయితే ఎక్సైజ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800425253 సంప్రదించాలని, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కే నవీన్ కుమార్ 87126 58939, ఎక్సైజ్ సిఐబి నాగిరెడ్డి 87126 58956 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కోరారు.

యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌటే సాయికి సన్మానం

నవతెలంగాణ- రాజపేట

ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గౌటే సాయిని శుక్రవారం రాజాపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు . ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి రాజాపేట మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు సైనికునిలా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండలసెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, మండల ఉపాధ్యక్షులు జస్వంత్, మండల సీనియర్ నాయకులు కూతురు లింగం, మార్కెట్ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి రేగు సిద్ధులు, మండల యువజన నాయకుడు ఎర్ర గోకుల రాజు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, గుర్రం బాబు, సటు సిద్ధులు, గౌటే శ్రీను, దోమల పాండు, ఆడెపు శేఖర్, మరిమడ్ల శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌటే సాయిని శాలువతో సత్కరించి అభినందించారు.

ఫాస్టర్ ఫెలోషిప్ అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఫాస్టర్ ఫెలోషిప్ అభివృద్ధికి కృషి చేయాలని మండల ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు పేరాల రాజారత్నం అన్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామములోని ఆలివ్ ప్రేయర్ చర్చిలో శుక్రవారం స్థానిక పాస్టర్ వంపు ఫిలిప్ అధ్యక్షతన మండల పాస్టర్ ఫెలోషిప్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాస్టర్ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఫెలోషిప్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్, సహాయ కార్యదర్శి కిన్నెర ఇమ్మానియేల్, కోశాధికారి గంటేపంగు ఇమ్మానియేల్, బర్మావత్ రాములు నాయక్, బర్మావత్ సైదానాయక్, బొల్లేద్దు దయాకర్, కొండేటి లాజర్, ఎల్ లాజర్,మీడియా కన్వీనర్ మామిడి క్రిస్టోఫర్, జాన్, మండల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల గెలుపుకోసం ఏజేఆర్ పాదయాత్ర

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎమ్మెల్యే గా పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకోసం ఎలిమినేటి జంగారెడ్డి పహిల్వాన్ పురం నుండి వేములకొండ గుట్ట వరకు సుమారుగా 250 మందితో శుక్రవారం ఉదయం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర చేస్తున్న జంగారెడ్డికి సంఘీభావంగా వివిధ గ్రామాల ప్రజలు స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రెడ్డి ని భువనగిరి నియోజక వర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో 3వ సారి ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. జంగారెడ్డి పాదయాత్రకు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత సంగీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్, మొగుళ్ళ శ్రీనివాస్, రెడ్డి,గడ్డమీది ధనుంజయ్య, రాగిర్ బాల్ రాజు, వడ్డెమాను ధనుంజయ్య, సత్యనారాయణ, గూడూరు నారసింహ రెడ్డి, చీరిక బుచ్చిరెడ్డి, రామాహరి, పచ్చిమట్ల మల్లేష్, పైళ్ళ మోహన్ రెడ్డి, వట్టిపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలి

ఏఐఎఫ్‌బి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరా సెంటర్లో జరిగిన రోడ్డు షోలో భారీ రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు వాటి నాయకులు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను తమ సొంత కార్యక్రమాలుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు ప్రస్తుత ఎమ్మెల్యే సైదిరెడ్డి భూములను ఆక్రమించుకోవడమే కాకుండా గోడైజమ్ రౌడీయిజం చేస్తున్నాడని విమర్శించారు తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయం తీసుకున్నప్పటి నుండి నియోజకవర్గంలో తన శక్తి వంచన మేరకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ కష్టసుఖాల్లో వారికి అండగా ఉంటున్నానని తెలియజేశారు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నట్లయితే తాను పూర్తిస్థాయి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం కేటాయిస్తానన్నారు ప్రజలు తన పార్టీ సింహం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

నవంబర్ 11 హైదరాబాదులోని పరేడ్‌గ్రౌండ్‌లో 20 లక్షల మంది మాదిగ, మాదిగ ఉపకులాలతో జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బహిరంగసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, తిరుమలగిరి మండల ఇన్‌చార్జి పడిశాల ప్రశాంత్, కమిటీ నాయకులు దంతాలపల్లి దామోదర్, ఎర్రఎల్లయ్య, బల్లస్వామి, దంతాలపల్లి వెంకటయ్య, ఎర్రసాయిలు, దంతాలపల్లి స్వామి, ఎర్ర ఏక స్వామి పాల్గొన్నారు.

పైళ్ల గెలుపు కోసం పైళ్ల వనిత ప్రచారం

నవ తెలంగాణ- వలిగొండ రూరల్

భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ళ శేఖర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని నాగారం గ్రామంలో పైళ్ళ వనిత శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, రాష్ట్ర యూత్ నాయకులు వలమల్ల కృష్ణ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ న్యాయ సేవల దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జాతీయ న్యాయ సేవల దినోత్సవం పురస్కరించుకొని, ఆలేరు పట్టణంలో వి ఆర్. జూనియర్ కళాశాల లో జూనియర్ సివిల్ జడ్జి సూర. సుమలత హాజరై మాట్లాడారు. మండల న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చున్నారు. విషయం తెలియని వారు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ఆలేరు అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి, న్యాయ వాదులు గొట్టిపముల. సాయి కృష్ణ, సీసా. శ్రీనివాస్, వంగరి. శివ కుమార్, తుంగ.హరి కృష్ణ, రవికుమార్ మరియు కాలేజి ప్రిన్సిపాల్ అయ్యప్ప, పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి గొంగడి సునీత ఎంతో కృషి చేశారని, సర్పంచ్ నవీన్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని సోలిపేట లో ఇంటింటి ప్రచారాన్ని చేశారు.అనంతరం పార్టీ కార్యాలయం ప్రారంభించారు.బీఆర్ఎస్ పార్టీ మ్యానిపెస్టోపై ఓటర్ల ప్రతిస్పందనను అడిగి తెలుసుకున్నారు.కేసీఆర్ గతంలో మ్యానిపెస్టో లో చెప్పని రైతుబంధు, రైతుభీమా, కల్యాణలక్ష్మి లాంటి స్కీంలను తీసుకువచ్చారని, ఇప్పుడు మ్యానిపెస్టో లో ఇచ్చిన హామీల పట్ల ఓటర్లు భరోసా తో ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి గొంగడి సునీత మహేందర్ రెడ్డిని మూడవసారి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్,రాజేష్,రాజు, భరత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు,కార్యకర్తలు ఆపార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, గొంగిడి.మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి తో కలిసి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని బేగంపేట గ్రామం నుండి 150 మంది,తుర్కపెల్లి మండలం మాదాపూర్ నుండి 50 మంది చేరికలు, గుండాల మండలం పెద్దపెడి శాల గ్రామం నుండి 50 మంది,బొమ్మలరామారం మండలం ఫక్కీర్ గూడ, మేడిపల్లి గ్రామాల నుండి 100మంది పార్టీలోచేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ విస్తృత తనిఖీలు

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాప్ ల ద్వారా అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని తరలిస్తుండగా శుక్రవారం ఆలేరు ఎక్సైజ్ శాఖ పరిధిలో తనిఖీలలో పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ, దీపికా తెలిపారు.ఆలేరు , రాజపేట, మోటకొండూరు, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల పరిధిలో అక్రమ మద్యం అమ్ముతున్న వారిని తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకున్నట్లు చెప్పారు. అక్రమమధ్య అమ్ముతున్నట్లయితే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పట్టుకున్న మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 30వ తేదీ పోలింగ్ ముగిసే వరకు, డిసెంబర్ మూడో తేదీ ఓట్ల లెక్కింపు రోజు ఒక రోజు వైన్ షాపులు, కళ్ళు దుకాణాలు, బార్ షాపులు మూసివేయనున్నట్లు చెప్పారు. ఎస్సైలు నందిని, మల్లేశం, కానిస్టేబులు సెమీ కుమార్,కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.

44.59 లక్షల విలువగల మద్యం పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

తెలంగాణ అసెంబ్లీ 2023 ఎన్నికల నేపథ్యంలో తేది 9.10.2023 నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండి రామన్నపేట ఎక్సైజ ప్రొహిబిషన్ డివిజన్ పరిధిలో చౌటుప్పల్, రామన్నపేట, నారాయణపురం మండలాల్లో విస్తృతంగా తనిఖీలు చేయడం జరిగింది.3 మండలాల పరిధిలో ఎక్సైజ్ మొబైల్ చెక్ పోస్టులు పెట్టి తనిఖీలు చేశారు. తనిఖీలలో భాగంగా 112 మద్యం కేసులు నమోదు చేసి 26 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. 112 లీటర్ల మద్యం 85 లీటర్ల బీరు వీటితోపాటు 3 లక్షల 75 వేల విలువగల ఒక కారు 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.వీటితోపాటు 25,445 లీటర్ల కల్లు 18,720 లీటర్ల బెల్లం పానకం 94 లీటర్ల నాటు సారాయి 3.2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నాము.స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 44,59,231 లక్షల విలువ ఉంటుందని సిఐ జి.నాగలత చెప్పారు.శుక్రవారం చిన్న కొండూరు గ్రామంలో 5.4 లీటర్ల మద్యం,7.8 లీటర్ల బీరు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని రామన్నపేట ఎక్సైజ ప్రొహిబిషన్ సిఐ.జి.నాగలత తెలిపారు.

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాబోయే ఎన్నికల్లో నకిరేకల్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కొరకు కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంగా ఉండి గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు శేపూరి రవీందర్ అన్నారు. చిట్యాల పట్టణంలోని స్థానిక రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన బూత్ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండ సైదులు, నాయకులు జమాండ్ల శ్రీనివాసరెడ్డి, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య సిలివేరు శేఖర్ ,గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, పాటి మాధవరెడ్డి, ఎస్ కే సుకూర్, రుద్రవరం యాదయ్య, శీల సత్యనారాయణ ఉన్నారు.

భవనం మారినా.. బాధితుల గోస మారలే

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వైద్య సౌకర్యాలు లేవని దానికి తోడు ఉన్న వైద్యులు కూడా సకాలంలో స్పందించకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని "భవనం మారినా బాధితుల గోస మాత్రం మారలేదని" శుక్రవారం ఆసుపత్రి ముందు మండలానికి చెందిన యువకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గురువారం రాత్రి మర్రిగూడ గ్రామానికి చెందిన పగడాల రఘు తన కూతురికి చెవిలో నొప్పి వస్తుందని ఆసుపత్రికి తీసుకురాగా చికిత్స చేయకుండా డాక్టర్లు నర్సులు అసభ్య పదజాలంతో దుషించారని, సిబ్బంది వాళ్ల సొంత పనులు చేసుకుంటూ విధులకు దుర్వినియోగం చేస్తున్నారని బాధితుడు పగడాల రఘు ఆరోపించారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకొని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని యువకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగేష్, శ్రీశైలం, శంకర్, జావీద్, వినోద్, శ్రీకాంత్, సందేశ్ పాల్గొన్నారు.

పీజీ కోర్సులపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని తెలంగాణా సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో శు క్రవారం అర్థశాస్త్ర విభాగం కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగంలో డిగ్రీ తర్వాత ఉండే అవకాశాల గురించి అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయ అధ్యాపకులు డా.కేడ్ ఫినాఫ్, డా. దొంత ప్రశాంత్ విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కె. సుల్తానా మాట్లాడుతూ విద్యార్థులకు అర్థశాస్త్ర సిద్ధాంతాలను నిజ జీవితంలో అన్వయించుకుంటే సరైన విషయావగాహనతో పాటు భవిష్యత్తులో అర్థశాస్త్ర నిపుణులుగా ఎదుగుతారన్నారు. ఈ సందర్భంగా డా.నవీన్ నికోలస్, ఉన్నత విద్య విభాగ కార్యదర్శి డా.జి నిరుప, నల్గొండ రీజినల్ కో ఆర్డినేటర్ హెచ్. అరుణకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.హిమజ,కళాశాల సిజిసి కో ఆర్డినేటర్ డా. కెవి. సత్య సభ్యులు దివ్య యువరాణి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో కల్లెం అశోక్, శిరీషాల మహేష్, కల్లెం రవి, శిరీషాల బంగారి, భాష, మహేష్, సాయి, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య పాల్గొన్నారు

'కాంగ్రెస్‌తో మాలలకు అన్యాయం'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్‌తో విధానాలతో మాలలకు అన్యాయం జరిగిందని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మాల సామాజిక వర్గాన్ని విస్మరించటానికి నిరసనగా మాలల జేఏసీ ప్రతిపాదించిన జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గోలి సైదులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల తరపునుండి గత కొంతకాలం సామాజిక ఉద్యమాలు చేస్తూ నల్లగొండ నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఎన్నికల్లో తనను గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాలు, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు చింతపల్లి లింగమయ్య, తెలగమల్ల మురళి, గండమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరంకుశ పాలనను గద్దెదించాలి: టీపీజేఏసీ

నవతెలంగాణ-చండూరు

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరంకుశ పాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించాలని టీపీజేఏసీ ఉమ్మడి జిల్లాకమిటీ కన్వీనర్ దర్శనం నరసింహ విమర్శించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. అధికార పార్టీ ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కొల్లగొట్టి రైతులకు రుణమాఫీ చేయకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా వారి ఆత్మహత్యలకు కారణమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దర్శనం నర్సింహ, దాడి భాస్కర్ రెడ్డి, మంద రంజిత్ రావు, మహేశ్వరామ్ నాగరాజు, దోటి సైదులు భార్గవ్ పాల్గొన్నారు.

మార్పు కోసం విద్యార్థుల రాజకీయ పార్టీ

నవతెలంగాణ-దేవరకొండ

మార్పు కోసం విద్యార్థుల రాజకీయ పార్టీ ఏర్పడిందని ఆ పార్టీ అభ్యర్థి కేతావత్ బాబురావు నాయక్ అన్నారు. శుక్రవారం నామినేషన్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి రాజకీయ పార్టీకే ఎందుకు ఓటు వేయాలంటే తెలంగాణ పోరాటంలో అమరులైన విద్యార్థుల కోసం , భావితరాల భవిష్యత్తు పోగొట్టుకున్నా కుటుంబాల విద్యార్థులు ఆదుకునేందుకు పోటీ చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు రాసి పరీక్ష పేపర్ లీక్ అయినందుకు ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులకు, బడులు తగ్గాయి ,మద్యం షాపులు పెరిగాయన్నారు. విద్యార్థి రాజకీయ పార్టీ మీ బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ,నీ కొడుకు భవిష్యత్తు బాగుండాలి అంటే తెలంగాణ కోసం ప్రాణాలు విడిచిన త్యాగాలకు మారుపేరే విద్యార్థి రాజకీయ పార్టీ అన్నారు.

కాంగ్రెస్‌లో గెలిచిన వారంతా సీఎం అభ్యర్థులే

- ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- పలువురు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నలగొండ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో నల్గొండ పట్టణం మూడో వార్డు పాతపల్లె, మండలంలోని కాజీరామారం గ్రామానికి చెందిన బీసీ సంఘం నేతలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములను పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన వారంతా సీఎం అభ్యర్థులే, ఎవరైనా సీఎం కావచ్చని మరోసారి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో మాత్రం కేసీఆర్, కేటీఆర్, హిమాన్ష్ తప్పా ఎవరూ సీఎం అయ్యే ఛాన్స్ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా అవకాశం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోనే బీఆర్ఎస్ కాపి కొట్టిందని విమర్శించారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజలంతా మరోసారి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను ఏ స్థాయిలో ఉన్న నల్గొండ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని కొనసాగించేందుకు మరోసారి అవకాశమివ్వండి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

డబ్బు సంచులతో తియ్యగా మాట్లాడి కడుపు మీద కొట్టేటోళ్లు వస్తున్నారు.. మరోసారి తరిమి కొట్టండి. అభివృద్ధిని కొనసాగించేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారంఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 23, 24, 44 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పునర్నిర్మాణానికి 1300 కోట్ల నిధులు తెచ్చినా.. 20 ఏళ్ల నల్గొండ గోసను 5 ఏళ్లలోనే తొలగించానని అన్నారు. కమీషన్ల సొమ్ముతో పారిపోయినోడు మళ్లీ డబ్బు సంచులతో ప్రజలను ఆగం చేసేందుకు వస్తున్నాడు.మరోసారి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కడుపు నింపే కేసీఆర్ కావాలా కడుపు కొట్టే కాంగ్రెస్ కావాలో నిర్ణయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంకా 800 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ఆ నిధులను మింగేందుకు గుంటనక్కలు ఎదురుచూస్తున్నాయని, తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఈ సందర్భంగా కారు గుర్తుపై ఓటు వేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కౌన్సిలర్లు మారగోని నవీన్ గౌడ్, మాతంగి సత్యనారాయణ, మైనారిటీ నాయకులు కలీం అన్సర్, మహిళా నేత కత్తుల సంధ్య పాల్గొన్నారు.

ముస్లిముల అభివృద్ధికి కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్

10 వార్డులో కోమటిరెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించిందని 10 వార్డు కౌన్సిలర్ ప్రదీప్ నాయక్ అన్నారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 10 వ వార్డులో గల చైతన్యపురి కాలనీలో మస్జిదే రెహన్ వద్ద స్థానిక కౌన్సిలర్ ప్రదీప్ నాయక్ మత పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ముస్లిం డిక్లరేషన్, కాంగ్రెస్ పార్టీ 6 హామీల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ముస్లింల అభివృద్ధి సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ బంధు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు.ఎస్సీల సబ్ ప్లాన్ విధంగానే కాంగ్రెస్ పార్టీ ముస్లింల సంక్షేమానికి మైనార్టీ డిక్లరేషన్ తో వారి అభివృద్ధికి నిధులు కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, నయీం,లతీఫ్,పర్వేజ్,సమీ, హమీద్, అద్నాన్, యూసుఫ్ నిజాం మహమూద్ రైస్, బషీర్, ఇక్రముద్దీన్, రజ్జాక్, సికందర్, గాలిబ్, మౌలాన, ఉబైదుల్ల బేగ్, ముక్రం పాల్గొన్నారు.

జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని రామాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మండలం పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, కర్నాటి మధుసూదన్ రెడ్డి, కోట అంజి, మిట్టపల్లి కిరణ్ కుమార్, జానిమియా, లక్ష్మయ్య వెంకన్న వినయ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మురళి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం నిరవధిక వాయిదా

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేనందున శు క్రవారానికి వాయిదా వేశారు. శుక్రవారం సమావేశాన్ని నిర్వహించగా కోరం లేనందున ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి హాజరై సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని 15వ వార్డుకు చెందిన 30మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రహత్ అలీ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, ఇలియాస్, ఇమ్రాన్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల సమాఖ్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఏపీఎం సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి లు సత్తయ్య, సావిత్రి, శ్రీశైలం, నాగమ్మ, కమిటీ సభ్యులు యాదమ్మ, భవాని, రైతులు బెల్లి సత్తయ్య, శేషారెడ్డి పాల్గొన్నారు.

గురువుకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర

చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన తన గురువు పెద్దవూర మండలం ఎనిమిది గూడెం గ్రామానికి చెందిన తాళ్ల వెంకటయ్య కుమారులు లోకేష్, రాకేష్ మండలంలోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుకుంటున్నారు. తనకు పాఠాలు నేర్పిన గురువు పిల్లలకు నేను తోడు వున్నానంటూ ముందుకు వచ్చి రూ.10 వేలు స్కూల్ ఫీజును గురువుకు గుర్తుగా ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులుకు గురువారం పాఠశాలలో అందజేశారు. గతంలో బట్టుగూడెం గ్రామానికి చెందిన దండెం సైదులు పక్ష వాతంతో బాధపడుతుంటే తెలుసుకొని చిన్ననాటి బాల్యమిత్రులు శ్రీ రమణ కలిసి బాధితునికి రూ.60 వేలు ఆర్థిక సహాయం చేశారు.

సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్లు, ర్యాలీల దృశ్యమాలిక


మిర్యాలగూడ


మిర్యాలగూడ


మిర్యాలగూడ


చండూరు


హుజూర్‌నగర్


హుజూర్‌నగర్


నల్లగొండ


నకిరేకల్


కోదాడలో


కోదాడలో

కేసీఆర్ మాయమాటలు ప్రజలు నమ్మరు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కేసీఆర్ మాయమాటలను ప్రజలు ఎవరూ ఇక నమ్మబోరని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రచార యాత్రలో భాగంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి, దెవరోని తండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పది ఏండ్లయినా ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం కొత్త హామీలతో ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలు చెబుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ కమీషన్లతో వందల కోట్లు సంపాదించుకొని అక్రమంగా వందల ఎకరాల భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, నల్లగాసు జానీ యాదవ్, వి. దేవేందర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాస్ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వి. వేమన్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ రాకేష్ నాయక్, బోడ యాదయ్య, ఆదిరాల రాము, పంగ మల్లయ్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ రోజు భువనగిరి మండలం ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా, భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ , తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు పెద్దింటి కొండల్ రెడ్డి, ఎర్రంపల్లి గ్రామస్తులు ములుగు యాదగిరి, గొర్ల సతీష్, సిరికొండ ఎట్టయ్య, సిరికొండ రాజు, పి రాజు లింగస్వామి లు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కుల వెంకటేశం, నానమ్ కృష్ణ గౌడ్, పి ఎ సి ఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ పలువురు పాల్గొన్నారు.

